నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 3-5-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 241 | పేజీలు:4 | వెల: రూ.1/-

ట్రాక్టర్ బోల్తాపడి
ఇద్దరు రైతులు మృతి

నాగర్‌కర్నూల్, మే 2: జిల్లాలోని మాడ్గుల మండలం ఇర్విన్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ బోల్తాపడటంతో జరిగిన ప్రమాదంలో మిర్చి రైతులు రామచంద్రయ్య, తోట సుబ్బయ్య మృతి చెందగా, మరో ఇద్దరు రైతులు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు చారకొండ మండలం శాంతిగూడెం వాసులుగా గుర్తించారు. క్షతగాత్రులను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంలతో చర్చించిన తరవాతనే లాక్‌డౌన్ పొడిగింపు

రాష్ట్రాల సమాచారంతోనే జోన్‌ల గుర్తింపు
రాష్ట్రాల సహకారంతో కరోనాపై పోరు
యుద్ధప్రాతిపదికన స్వస్థలాలకు వలస కార్మికుల తరలింపు
సరిహద్దుల్లో పాక్ దుశ్చర్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,మే2(ఆర్ఎన్ఎ): దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చించిన తరువాతనే లాక్‌డౌన్ పొడిగింపుపై నిర్ణయం తీసుకున్నామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వారందరితో ఏకాభిప్రాయాంకు వచ్చిన తర్వాతే లాక్‌డౌన్‌ను మే 17 వరకు పొడిగించామన్నారు. రెడ్‌జోన్ల ప్రాంతాల్లో ఇకపై లాక్‌డౌన్ మరింత కఠినంగా అమలు చేయాలని కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు. కొత్తగా పాజిటివ్ కేసులు వస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. శనివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. లాక్‌డౌన్‌లో ప్రజలకు ఇబ్బందులు పడకుండా కొన్ని వెసులుబాట్లు కలిగేలా విధివిధానాలు రూపొందించామని వెల్లడించారు. రాష్ట్రాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం కరోనాపై పోరాడుతుందని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన వలస కార్మికులను స్వస్థలాలకు పంపే ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. రైల్వే స్టేషన్లలో రైల్వే టిక్కెట్లు అమ్మబోరని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఎవ్వరూ రైల్వే స్టేషన్ల వద్దకు రావద్దని ఆయన సూచించారు. విద్యార్థులు, యాత్రికులు, కూలీలు వంటి వారికి ప్రత్యేకంగా అధికారులు ప్రయాణం చేసే అవకాశాలు కల్పిస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు లేదా సంబంధిత కూలీలు పనిచేస్తోన్న సంస్థలు రైల్వే టిక్కెట్లు ముందుగానే కొనాల్సి ఉంటుందని అన్నారు. కేసుల తీవ్రతను బట్టి ప్రాంతాలను మూడు జోన్లుగా వర్గీకరించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల నివేదిక ఆధారంగా జోన్లను గుర్తించామని కిషన్‌రెడ్డి తెలిపారు. రెడ్‌జోన్లో వైరస్ వ్యాప్తి నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆయా జోన్లలో ప్రజలకు ప్రభుత్వాలకు, స్థానిక అధికారులకు సహకరించాలని కోరారు. కరోనాను కట్టడి చేస్తూనే, ప్రజలకు సౌలభ్యాలు కల్పించడం కోసం లాక్ డౌన్ నిబంధనలు రూపొందించామని చెప్పారు. రాష్ట్రాలు ఇచ్చిన ఆధారంగానే కంటోన్మెంట్, గ్రీన్, రెడ్, ఆరెంజ్ ప్రాంతాల్లో అనుమతులు ఇచ్చామని.. దేశవ్యాప్తంగా 130 రెడ్ జోన్లు, 284 ఆరెంజ్ జోన్లు, 319 గ్రీన్ జోన్లు జిల్లాకు ఉన్నాయన్నారు. కంటోన్మెంట్ ప్రాంతాల్లో కఠినంగా వ్యవహరించాలి, కరోనా కట్టడి చేయాలంటే ÷–రాతః కంటోన్మెంట్ ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు ఇవ్వదన్నారు. దేశవ్యాప్తంగా రోజు రోజుకి కేసుల సంఖ్య పెరుగుతున్నాయని..ఎక్కువగా కేసులు రెడ్, కంటోన్మెంట్ ప్రాంతాల్లో నుంచి వస్తున్నాయని తెలిపారు. ఆరెంజ్, గ్రీన్ జోన్లలో కూడా కొన్ని నిబంధనలు పాటించాలన్నారు. చాలా జిల్లాలో కరోనా కేసులు నమోదు కాలేదని.. రెడ్ జోన్లలో ఉన్న కంటైన్మెంట్ జోన్ మీద ప్రత్యేక దృష్టి పెడుతూ విధివిధానాలు రాష్ట్రాలు ఇచ్చే సమాచారం ఆధారంగానే జోన్ల వర్గీకరణ జరిగిందన్నారు. దేశంలో గత 24 గంటల్లో అత్యధికంగా 2,293 కేసులు నమోదు కాగా.. 1,218 మరణాలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవన్నీ దాదాపు రెడ్ జోన్ల లోని కంటైన్మెంట్ జోన్లలోనే ఎక్కువగా నమోద య్యాయని తెలిపారు. లాక్ డౌన్ స్పిరిట్ ను దృష్టిలో పెట్టుకొని వెసులుబాటు ఉపయోగించుకోవాలని తెలిపారు. వలస కార్మికుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచన చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.12వేల కోట్లు అందించామని వెల్లడించారు. కూలీల తరలింపు కోసం 300 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 2 కోట్ల 22 లక్షల పీపీఈ కిట్లు తయారు చేయాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపారు. ఇకపోతే కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు. సరిహద్దుల్లో పాక్ తీరు దారుణంగా ఉందన్నారు. కరోనా కోసం పోరాడుతున్న వేళ కావాలనే పాక్ దుశ్చర్యలకు పాల్పడుతూ కాల్పులకు తెగిస్తున్నారని మండిపడ్డారు. కాల్పుల్లో ఇద్దరు భారత్ జవాన్లు మరణించారని అన్నారు. మనదేశం అన్ని దేశాలకు క్లోరోక్విన్ పంపిణీ చేస్తోందని, అలాగే పాక్‌కు కూడా పంపిణీ చేస్తున్నామని అన్నారు. అయితే పాక్ మానవత్వం మరచి ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.

వ్యవసాయోత్పత్తులను మార్కెట్లకు చేరేలా చేయండి
రైతులు ఇబ్బందుల పడకుండా చూడాలి
-రాష్ట్రాలకు వెంకయ్య నాయుడు సూచన

న్యూఢిల్లీ,మే2(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్త లాక్‌డౌన్ నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లకు చేరడంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. లాక్‌డౌన్ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిస్తూనే, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వెంకయ్య నాయుడు గతంలోనూ ప్రభుత్వాలను కోరారు. పంటలు చేతికి వచ్చే సమయంలో వారికి అండగా ఉండాలన్నారు.

ముఖ్యంగా ఉద్యానవన సాగుదారులకు మార్కెట్ రవాణా సౌకర్యాలు లేక, వారి ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించడం లేదని కొన్ని నివేదికలు వచ్చినట్లు ఆయన ట్వీట్ చేశారు. ఈ విషయంపై ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రైల్వే మంత్రి పీయూశ్ గోయల్ తో ఆయన మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తులు సకాలంలో గమ్య స్థానాలకు చేరుకునేలా చూడాలంటూ ఆ ఇద్దరు మంత్రులను వెంకయ్య కోరారు. అయితే ఈ విషయంలో వస్తువులను, పార్శిల్ సేవలను రైల్వే శాఖ పున: ప్రారంభిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. పాడైపోయే వ్యవసాయ ఉత్పత్తులు సకాలంలో గమ్య స్థానాలకు చేరుకోడానికి రైతులకు ఉపశమనం కలిగించే చర్యగా అభివర్ణించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైల్వే సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ వ్యవసాయ ఉత్పత్తులు సకాలంలో చేరుకునేలా చూడాలని వెంకయ్య నాయుడు సూచించారు.

ఆగని కరోనా కేసులు

దేశవ్యాప్తంగా 2,293 కేసులు నమోదు
37,336కు పెరిగిన పాజిటివ్ కేసుల సంఖ్య

న్యూఢిల్లీ,మే2(ఆర్ఎన్ఎ): భారత్‌లో కరోనా విజృంభణ కొనసాగుతూనే ఉంది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2,293 కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఒక్కరోజు వ్యవధిలో నమోదైన కేసుల్లో ఇప్పటి వరకు ఇదే అత్యధికం కావడం గమనార్హం. దీంతో దేశంలో కరోనా బారినపడ్డవారి సంఖ్య 37,336కు పెరిగింది. ఇక కొత్తగా 71 మందిని మహమ్మారి బలిగొనడంతో దేశంలో మృతుల సంఖ్య 1,218కి చేరింది. ఇప్పటి వరకు 9,951 మంది కోలుకొని ఇళ్లకు చేరుకున్నారు. వైరస్ తీవ్రత అత్యధికంగా ఉన్న మహారాష్ట్రలో కేసుల సంఖ్య 11,506కు చేరింది. వీరిలో 485 మంది మృత్యువాతపడగా.. 1,879 మంది కోలుకున్నారు. ఇక తర్వాత గుజరాత్‌లో 4,721 కేసులు నమోదవ్వగా.. 236 మంది మృతిచెందారు. 735 మంది డిశ్చార్జి అయ్యారు. కరోనా మహమ్మారిని కట్టడి చేసేందుకుగాను విధించిన లాక్‌డౌన్‌ను కేంద్ర ప్రభుత్వం మరో రెండు వారాలపాటు పొడిగించిన విషయం తెలిసిందే. ఇదివరకు విధించిన లాక్‌డౌన్ గడువు ఆదివారంతో ముగిసిపోనుండగా.. తాజా పొడిగింపు నేపథ్యంలో అది ఈ నెల 17 వరకు అమల్లో ఉండనుంది. అయితే– కరోనా తీవ్రత ఆధారంగా వర్గీకరించిన రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లలో పలు పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రం తాజాగా అనుమతులు ఇచ్చింది. గ్రీన్ జోన్లలోని జిల్లాల్లో అంతర్గతంగా బస్సులను నడిపించేందుకు పచ్చజెండా ఊపింది. ఏ జోన్‌లోనైనాసరే కంటెయిన్‌మెంట్ ప్రాంతాల పరిధిలో మాత్రం ఎలాంటి కార్యకలాపాలకూ అనుమతి ఉండదు. దేశంలోని 733 జిల్లాలను రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లుగా వర్గీకరిస్తూ కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ అంతకుముందు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

సిఎం వ్యక్తిగత సిబ్బందికి కరోనా

మహారాష్ట్రలో కరోనా వైరస్ విలయతాండవం చేస్తోంది. ఇక్కడ సామాన్యులతోపాటు భద్రతాసిబ్బంది, వైద్యులు కూడా కొవిడ్ బారిన పడుతున్నారు. తాజాగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే నివాసం 'మాతోశ్రీ' వద్ద విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లకు కరోనా వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో బాధితులను ఆస్పత్రికి తరలించి వారి కుటుంబసభ్యులను క్వారంటైన్‌లో ఉంచారు. మరోవైపు ఐఐటీ బాంబేలో తొలి కరోనా కేసు నమోదైంది. క్యాంపస్‌లో ఉంటున్న ఓ వ్యక్తి భార్యకు కరోనా పాజిటివ్ వచ్చింది. దక్షిణ ముంబయిలోని ఓ ఆస్పత్రిలో ఆమె పనిచేస్తోంది. దీంతో క్యాంపస్‌లో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. ఆ కుటుంబాన్ని క్వారంటైన్‌లో ఉంచి.. క్యాంపస్‌ను శానిటైజ్ చేశారు. ఇదిలా ఉండగా.. మహారాష్ట్రలో కరోనా వైరస్ రోజురోజుకి విజృంభిస్తోంది. ఇక్కడ కేసుల సంఖ్య ఇప్పటి వరకూ 11506కి చేరగా..485 మంది మృతి చెందారు. 1879 మంది కొవిడ్ నుంచి కోలుకున్నారు.

ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్

రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
లింక్ రోడ్డులను కూడా వేగంగా చేపట్టాలి
-అధికారులతో సమీక్షలో మంత్రి కెటిఆర్



హైదరాబాద్,మే2(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలో రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. గ్రేటర్ పరిధిలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు మరింత వేంగవంతంగా ముందుకు పోవాలని కెటిఆర్ అన్నారు. ఇది వర్కింగ్ సీజన్ అని ఒక నెల పాటు పనులు చేయవచ్చని అన్నారు. జూన్ నుంచి వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. శనివారం బుద్ధభవన్‌లో జీహెచ్ఎంసి మేయర్ బొంతు రామ్మోహన్, మున్సిపల్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్‌కుమార్,కమిషనర్ డిఎస్ లోకేష్ కుమార్ తో కలిసి హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద చేపట్టిన పనుల ప్రగతిని కేటీఆర్ సమీక్షించారు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దేశంలో లాక్‌డౌన్‌ను చక్కగా వినియోగించుకుంటున్న రాష్ట్రంగా తెలంగాణ మంచి గుర్తింపు పొందిందని అన్నారు. మే నెలలో కొన్ని పనులను ప్రారంభించుకుందామన్నారు. అందుకు అనుగుణంగా పనులకు తుది మెరుగులు దిద్దాలన్నారు. వివిధ ప్యాకేజీల కింద చేపట్టిన లింక్‌రోడ్లలో అక్కడక్కడ ఆటంకంగా ఉన్న భూముల సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నిర్వాసితులయ్యే పేదలు, కూలీల పట్ల మానవీయ కోణంలో వ్యవహరించాలని సూచించారు. అలాగే నిర్వాసితులకు ప్రభుత్వపరంగా పునరవాసం కల్పించాలని కేటీఆర్ తెలిపారు. జాతీయ రహదారులకు అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న లింక్‌రోడ్ల వెడల్పు 120 అడుగులు ఉండాలని చెప్పారు. భవిష్యత్‌లో ఈ లింక్‌రోడ్ల వల్ల ఆయా ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఎన్ఆర్‌డిసి లింక్ సర్వీస్ రోడ్లను మరింత ప్రయోజనకరంగా రూపొందించేందుకు హెచ్ఎండిఏ , ఇతర విభాగాలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. నిర్మాణంలో ఉన్నరైల్వే అండర్ పాస్‌లు , రైల్వే ఓవర్ బ్రిడ్జిలతో పాటు కొత్త ప్రాజెక్టులకు కూడా అవసరమైన భూసేకరణ పక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని మంత్రి కేటీఆర్‌అధికారును ఆదేశించారు. నిర్మాణ, భూసేకరణకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. వివిధ ప్యాకేజీల కింద చేపట్టిన లింక్ రోడ్లలో అక్కడక్కడ అటంకంగా వున్న భూముల సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదే సమయంలో నిర్వాసితు లయ్యే పేదలు, కూలీల పట్ల మానవీయకోణంలో వ్యవహరించాలన్నారు. అటువంటి నిర్వాసితులకు ప్రభుత్వపరంగా పునరావాసం కల్పించాలని చెప్పారు. జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న లింక్ రోడ్ల వెడల్పు 120 అడుగులు వుండాలన్నారు. భవిష్యత్తులో ఈ లింక్ రోడ్లు వలన ఆయా ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఎస్ఆర్ డిపి, లింక్, సర్వీస్ రోడ్ల ను మరింత ప్రయోజనకరంగా పొడిగించేందుకు హెచ్ ఎండిఎ, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్ అవసరాలు, పెరిగే ట్రాఫిక్ రద్దీని అంచనా వేసి పనులు చేపట్టాలని వివరించారు. హైదరాబాద్ నగర మాస్టర్ ప్లాన్ ను అప్డేట్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకనుగుణంగా రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేయాలని తెలిపారు. అలాగే నిర్మాణం లో వున్న రైల్వే అండర్ పాసులు, రైల్వే ఓవర్ బ్రిడ్జి లతో పాటు, కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలకు కూడా అవసరమైన భూ సేకరణ

పక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు, భూసేకరణకు నిధులు కొరత లేదని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

తెలంగాణ హైకోర్టు జడ్జిగా విజయసేన్ రెడ్డి
ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్

హైదరాబాద్,మే2(ఆర్ఎన్ఎ): తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా విజయసేన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఉదయం హైకోర్టు ప్రాంగణంలో చీఫ్ జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ చేతుల మీదుగా న్యాయమూర్తి విజయ సేన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారమహోత్సవానికి పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు హాజరయ్యారు. శనివారం ఉదయం 11.30 గంటలకు హైకోర్టు ప్రాంగణంలో చీఫ్ జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ చేతుల మీదుగా న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు హాజరయ్యారు. విజయసేన్ రెడ్డి నియామకంతో హైకోర్టు జడ్జిల సంఖ్య 14కు చేరింది. విజయసేన్ రెడ్డి 1970 ఆగస్టు 22న హైదరాబాద్‌లో జన్మించారు. తండ్రి జస్టిస్ బి.సుభాషణ్‌రెడ్డి ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా, మద్రాసు, కేరళ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తిగా, ఉమ్మడి రాష్ట్రంలో మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా, లోకాయుక్తగా సేవలందించారు. 1994 డిసెంబరులో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. రాజ్యాంగ, సివిల్, క్రిమినల్, సర్వీసు, భూసేకరణ, ఆర్బిట్రేషన్, పౌరసరఫరాలకు చెందిన కేసులను వాదించారు.

రక్షణ దళాలకు జోహార్లు : అమిత్ షా

హైదరాబాద్, మే 2: కరోనా మహమ్మారి నియంత్రణ కోసం పోరు జరుపుతున్న వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులకు భారత త్రివిధ దళాలు ఆదివారం ఘనంగా కృతజ్ఞతలు తెలియజేయనున్నాయని సీడీఎస్ చీఫ్ రావత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాక మంత్రి అమిత్ షా స్పందించారు. మాతృభూమిని సురక్షితంగా ఉంచేందుకు రక్షణ దళాలు ఆలోచించినంతగా మరెవరూ చేయలేరని షా అన్నారు. కరోనా యోధులకు థ్యాంక్స్ చెప్పాలనుకుంటున్న త్రివిధ దళాలకు కుడోస్ అంటూ షా తన ట్వీట్‌లో తెలిపారు. త్రివిధ దళాలు తీసుకున్న నిర్ణయం.. వైద్యులు, హెల్త్ వర్కర్లు, పారిశుధ్ధ సిబ్బంది, భద్రతా, మీడియా వ్యక్తుల్లో మనోధైర్యాన్ని నింపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వాయుసేన యుద్ధవిమానాలు గగనతలంలో విన్యాసాలు(ఫ్లైపాస్ట్) నిర్వహిస్తాయని, కరోనా బాధితులకు చికిత్స అందించే దవాఖానాలపై హెలికాప్టర్లు పూలవర్షం కురిపిస్తాయని, యుద్ధనౌకలపై దీపాల్ని వెలిగిలిస్తామని సీడీఎస్ చీఫ్ రావత్ తెలిపారు.

హాస్పిటళ్లపై విమానాలతో పూలవర్షం కురిపిస్తాం : ఇండియన్ ఆర్మీ

హైదరాబాద్, మే 2: నోవెల్ కరోనా వైరస్ పోరాటం కీలక పాత్ర పోషిస్తున్న వైద్య బృందానికి .. భారతీయ ఆర్మీ ఘనంగా నివాళి అర్పించనున్నది. ఆదివారం దేశవ్యాప్తంగా ఫ్లైపాస్ట్ నిర్వహించనున్నట్లు ఇండియన్ ఆర్మీ పీఆర్వో కల్నల్ అమన్ ఆనంద్ ఇవాళ మీడియాతో తెలిపారు. భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్, ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌తో ఈ విన్యాసాలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. కశ్మీర్ నుంచి త్రివేంద్రం వరకు, డిబ్రూఘర్ నుంచి కచ్ వరకు ఈ విన్యాసాలు ఉంటాయన్నారు. కోవిడ్19 పేషెంట్లకు చికిత్స అందిస్తున్న హాస్పిటళ్లపై విమానాలు పూల వర్షం కురిపిస్తాయన్నారు. నేవీ విమానాలు కూడా ఈ నివాళి కార్యక్రమంలో పాల్గొనున్నట్లు కల్నల్ అమన్ తెలిపారు. నిన్న మీడియా సమావేశంలోనూ సీడీఎస్ చీఫ్ బిపిన్ రావత్ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఒకే బిల్డింగ్‌లో 44 మందికి కరోనా పాజిటివ్

ఒక వ్యక్తి నుంచి మిగతా వారికి సోకినట్లుగా గుర్తింపు

న్యూఢిల్లీ,మే2(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలో కరోనా వైరస్ విజృంభిస్తోంది. తాజాగా ఆగ్నేయ ఢిల్లీలోని కపాషేరా ప్రాంతంలో ఒకే బిల్డింగ్‌లో ఉంటున్న 44 మందికి కరోనా వైరస్ సోకింది. ఈ బిల్డింగ్‌లో ఉంటున్న ఒక వ్యక్తికి ఏప్రిల్ 18న కరోనా పాజిటివ్ అని తేలింది. దీంతో అధికారుల ఆ భవనాన్ని సీజ్ చేసి, అందులో ఉంటున్న 175 మంది శాంపిల్స్‌ను సేకరించి కరోనా నిర్ధారణ పరీక్షల కోసం పంపించారు. శనివారం 67 మంది ఫలితాలు వచ్చాయి. వారిలోమ 44 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన వారి ఫలితాలు వస్తే కేసుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

నాందేడ్ నుంచి వచ్చిన 20 మందికి పాజిటివ్

కాగా, ఢిల్లీలో ఇప్పటివరకు 3,738 కరోనా కేసులు నమోదవగా, 61 మంది వైరస్ బాధితులు మరణించారు. మొత్తం 11 జిల్లాల్లోనూ వైరస్ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం గుర్తించిన రెడ్‌జోన్ల జాబితాలో అన్ని జిల్లాలను చేర్చింది. అంతేకాకుండా దేశ రాజధాని పరిధిలోని ఎన్‌సీఆర్ (నేషనల్ క్యాపిటల్ రీజియన్) ప్రాంతంలో హాట్ స్పాట్ జిల్లాలు ఎక్కువగా ఉన్నాయని కేంద్రం గుర్తించింది.

మహారాష్ట్రలో కరోనా వైరస్ విలయతాండవం చేస్తోంది. రాష్ట్రంలో కరోనా బాధితుల సంఖ్య 10 వేలు దాటేసింది. ఇప్పటివరకు 11,506 కరోనా వైరస్ కేసులు నమోదు కాగా, మొత్తం 485 మంది మరణించారు.తాజాగా నాందేడ్‌లోని హజూర్ సాహిబ్ గురుద్వారాలో 20 మందికి కరోనావైరస్ పాజిటివ్ నిర్ధారణ అయింది. 97 మంది శాంపిల్స్‌ని పరీక్షలకు పంపించగా 20 మందికి కరోనా వైరస్ పాటిజివ్ నిర్ధారణ అయిందని నాందేడ్ ఎస్పీ విజయ్ కుమార్ వెల్లడించారు. 25 మందికి నెగెటివ్ వచ్చిందన్నారు. మరో 41 మంది ఫలితాల త్వరలోనే రానున్నాయని పేర్కొన్నారు. కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయిన 20 మంది మహారాష్ట్ర వాసులేనని స్పష్టం చేశారు. నాందేడ్ హుజూర్ సాహిబ్ గురుద్వారాను అధికారులు శుక్రవారం మూసివేసిన సంగతి తెలిసిందే. ఈ గురుద్వారాను దర్శించుకుని పంజాబ్‌లోని తమ స్వస్థలాలకు చేరుకున్న భక్తుల్లో 296 మందికి కరోనా వైరస్ సోకినట్లు నిర్ధారణ కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

చైనాపై ఆగని ట్రంప్ విమర్శల దాడి

వాణిజ్య యుద్ధానికి దారితీస్తుందన్న అందోళన
కరోనాకు కారణం చైనాయే నంటూ మరోమారు విమర్శలు

వాషింగ్టన్,మే2(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై తన దాడిని అప్రతిహతంగా కొనసాగిస్తూనే ఉన్నారు. ట్రంప్ తాజా సంచలన వ్యాఖ్యలతో ప్రపంచ అగ్ర ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా మధ్య ట్రేడ్‌వార్ మళ్లీ రాజుకోనుంది. కోవిడ్–19 కారణంగా చైనాపై వాణిజ్య సుంకాలను పెంచనున్నట్లు ట్రంప్ బెదిరించారని గురువారం స్థానిక మీడియా నివేదించింది. చైనా నుంచే కరోనా మహమ్మారి వ్యాపించిందని పదేపదే దాడి చేస్తున్న ట్రంప్ చైనాతో వాణిజ్య ఒప్పందం తమకు ద్వితీయ ప్రాముఖ్యత అంటూ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసాం. నిజానికి చాలా వాణిజ్యం జరుగుతోంది. కానీ ఇప్పుడు కరోనా వైరస్‌తో తమకు జరిగి నష్టం కారణంగా ఈ నిర్ణయం తీసుకోన్నామని ట్రంప్ విలేకరులతో అన్నారు. వైరస్, లాక్‌డౌన్, ఆర్థిక నష్టాలు ఈ పరిస్థితి ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. అలాగే పారదర్శకత పాటించని చైనాకు అమెరికా రుణాన్ని రద్దు చేయాలనే ఆలోచనపై అధికారులు చర్చించినట్లు వాషింగ్టన్ పోస్ట్ గురువారం నివేదించింది. అయితే దీన్ని ట్రంప్ అత్యున్నత ఆర్థిక సలహాదారు లారీ కుడ్లో ఖండించారు. మరోవైపు రుణాల రద్దు, చైనాపై అమెరికా ప్రతీకారంపై ప్రశ్నించినపుడు ట్రంప్ రాయిటర్స్‌తో మాట్లాడుతూ దీన్ని భిన్నంగా చేయనున్నామని వ్యాఖ్యానించారు. చైనా అమెరికా మధ్య మొదటి దశ వాణిజ్య ఒప్పందంపై జనవరిలో ట్రంప్ సంతకం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఏటా 370 బిలియన్ డాలర్ల విలువైన చైనా వస్తువుల దిగుమతులపై 25 శాతం వరకు సుంకం అమలవుతోంది. చైనా ఎగుమతి చేసే కొన్ని రకాల వస్తువులపై సుంకాలను తగ్గింపు ప్రతిపాదన కూడా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రతిపాదనను పక్కనపెట్టి టారిఫ్‌లను ట్రంప్ పెంచనున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. కరోనా వైరస్ చైనాలోని వుహాన్‌లోని వైరాలజీ ల్యాబ్ నుంచే బయటకు వచ్చిందని, దీనికి తమవద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు ట్రంప్ ఆరోపించారు. ఈ విషయంపై లోతైన విచారణ జరుగుతోందని త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు. కరోనావైరస్ మూలం, వ్యాప్తిలో చైనా పాత్ర గురించి తన ఆందోళనలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు, కోవిడ్–19 మనుషులు సృష్టించింది కాదని అమెరికా నిఘా సంస్థలు స్పష్టం చేసిన కొన్ని గంటల్లోనే డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేయడం గమనార్హం. కాగా కరోనా విజృంభణతో అమెరికాలో 60 వేలమందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పాజిటివ్ కేసుల సంఖ్య 10 లక్షలు దాటింది. మిలియన్ కేసులను దాటిన మొదటి దేశంగా అమెరికా నిలిచింది. దీనికి తోడు రెండోసారి అధ్యక్ష ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో దేశంలోని తీవ్ర ఆర్థిక సంక్షోభం అమెరికా అధ్యక్షుడిని భయపెడుతోంది. ఈ నేపథ్యంలో తన గెలుపును అడ్డుకునేందుకు చైనా కుట్రచేసిందని ట్రంప్ తీవ్ర ఆగ

ఎంతకాలమీ రైతుల రోదనలు..?

నేటినిజం
ఆదివారం 3-5-2020

పొరుగున ఉన్న చైనా, తైవాన్, జపాన్, కొరియా వంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలద్వారా పంటల దిగుబడి పెంచడమేకాక వ్యవసాయాన్ని లాభసాటిగా వ్యాపకంగా మార్చుకుంటే మనంమాత్రం వ్యవసాయ పరిశోధనాలయాలను పాడుపెట్టి మూడు దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుపుచ్చుతున్నాం. కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్య పద్ధతుల ఆధునీకరణ లేదు. ఎరువ్వలు, పురుగు మందులు వాడకంలో మెలకువలు కనిపెట్టడం లేదు. మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణ లేదు. అవసరం మేరకు గోడౌన్‌లు లేవు. శీతల గిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు గిట్టుబాటు ధర వస్తుందో ముందుగాచెప్పే యంత్రాంగం లేదు. నిజంగా రైతులమీద చిత్తశుద్ధి ఉంటే రాజకీయ ప్రయోజనాలకోసం తాత్కాలిక పథకాలు సరే, వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించే శాశ్వత పథకాలకు రూపకల్పన చేయాలి. ఇందులో రాజకీయాలు చేయడం ఏమాత్రం ధర్మంకాదు. బాధపడటమేతప్ప బాధించడం తెలియని రైతన్నలు ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటపడు తున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి, మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను దగాచేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సహసించక పోయే వారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోతేపోనీకానీ కనీసం పంటను మార్కెట్‌కు తీసుకువచ్చిన ఖర్చులు కూడా రాకపోయినా రోడ్లపై పారబోసి తమ కర్మకు తాము బాధపడుతూ మౌన రోదనతో ఇంటిముఖం పట్టేవారు..

కానీ గత దశాబ్దంగా కొందరు రైతులు తమ నిరసనలను తెలిపేందుకు స్వచ్ఛందంగానే ముందుకు వస్తున్నారు. ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు లాంటివి చేస్తున్నారు. కానీ అవి ఎక్కడికక్కడ తాత్కాలికంగా జరుగు తున్నాయేతప్ప సంఘటితంగా నిర్వహించిన సందర్భాలు దాదాపు లేవనే చెప్పొచ్చు. మొన్నామధ్య దేశ రాజధాని ఢిల్లీని చుట్టు ముట్టిన ఒకటి, రెండు సంఘటనలుతప్ప వేరే లేవు. ఆరుగాలం అష్టకష్టాలూ పడి పండించి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దేశవ్యాప్తంగా అధిక శాతం మార్కెట్లలో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా. ఒకటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచివుంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే, ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. ఈసారి తెలంగాణ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులు పండించిన పంట్నలన్నీ ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తామని ప్రకటించి సంచలనం సృష్టించారు. దేశ చరిత్రలో ఇది మొట్టమొదటిసారి అనే విషయంలో సందేహం లేదు. వరి ధాన్యమే కాకుండా మొక్కజొన్నలు, కందులు, శనగలు, తదితర పంటలన్నీంటినీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించారు. కొనుగోళ్లు తెలంగాణవ్యాప్తంగా ప్రారంభం అయ్యాయి. అయితే కొందరు మిల్లర్లు కూడా ప్రభు త్వం పిలుపు మేరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేస్తున్నారు. కానీ కొన్ని ప్రాంతాల్లో నాణ్యత పేరుతో ధరలు తగ్గించడం, కొలతల్లో దగాచేయడం అన్నింటికంటే మించితాలు పేరుతో లారీకి రెండుమూడు క్వింటాళ్లు కోత విధిస్తున్నారని, దాన్ని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తమపై వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇది ఎవరికి చెప్పినా పట్టించుకోకపోవడంతో గురువారం రాజన్నసిరిసిల్ల జిల్లా తంగెల్లిపల్లి మండలం లో ఐకెపి కొనుగోలు కేంద్రంలోనే ధాన్యానికి నిప్పు పెట్టి రైతులు ఆందోళన చేపట్టారు. సంబంధిత అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా, అవకతవకలకు అవకాశం లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఇక ధాన్యంలో తేమశాతం అధికంగా ఉందని, తాలు ఉందని, రైతులను దోచుకునేందుకు మిల్లర్లు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ గురువారం హైదరాబాద్‌లో హెచ్చరించారు. కరీంనగర్ జిల్లాలో ఇలాంటి సమస్య ఉత్పన్నమవ తున్నట్లు తమకు సమాచారం అందిందని కూడా ఆయన చెప్పారు. ఇక ఇది ఇలావుండగా రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు వాస్తవ రూపం దాల్చడం లేదని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజ్ను కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి గురువారం బహి రంగ లేఖ రాశారు. రైతుల సమస్యలకు సంఘీభావంగా శుక్రవారం ఉదయం పది గంటలనుండి సాయంత్రం ఐదు గంటలవరకు దీక్ష చేశారు. రైతుల సమస్యలు ఒక్క తెలంగాణాలోనే కాదు దేశవ్యాప్తంగా ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయి. అక్కడ కానీ, ఇక్కడకానీ రైతు సమస్యలు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కావు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కొనసాగుతున్నవే. ఎన్ని సమస్యలున్నా, ఎంతటి సంక్షోభం ఉన్నా భారతదేశంలో ఇప్పటికీ వ్యవసాయ ఆధారంగా బతికే వారే అధిక సంఖ్యలో ఉన్నారు. ఇంత పెద్ద జనాభాకు కావలసిన పంటలు వారిచె మట పుణ్యమేననేది అందరం గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం ఇప్పటికైనా వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించే శాశ్వత పథకాలకు రూపకల్పన చేయాలి. ఇందులో రాజకీయాలు చేయడం ఏమాత్రం ధర్మం కాదు.

కువైట్‌లో ఉంటున్న భారతీయులకు గుడ్‌న్యూస్

హైదరాబాద్,మే 2: కువైట్‌లో ఉంటున్న భారతీయులకు శుభవార్త. అక్కడ ఉంటున్న వారిని భారత్‌కు పంపేందుకు కువైట్ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భారత ప్రభుత్వం ఆమోదం కోసం కువైట్ ప్రభుత్వం ఎదురుచూస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపగానే భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేయనుంది. గల్ఫ్‌లోని భారతీయులను తీసుకొచ్చేందుకు భారత్ ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే దీనికోసం రక్షణ శాఖకు చెందిన విమానాలను సిద్ధం చేసింది.

ఏ క్షణంలోనైనా కువైట్ సహా గల్ఫ్ దేశాలకు విమానాలు వెళ్లనున్నాయి. స్వదేశాలకు వెళ్లేందుకు లక్షలాది మంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో ఎదురుచూస్తున్నారు. అక్కడి నుంచి తీసుకువచ్చిన వారిని పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎక్కడ ఉంచాలనే నిర్ణయం ఆయా రాష్ట్రాలు తీసుకున్న వెంటనే విమానాలు బయలుదేరుతాయని అధికారులు తెలిపారు.

గుండెపోటుతో వలంటీర్ మృతి

-5లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన సిఎం జగన్

అమరావతి,మే2(ఆర్ఎన్ఎ): విశాఖ ఏజెన్సీ పాడేరు మండలం తుంపాడ గ్రామ సచివాలయం కుజ్జెలి పంచాయతీలో పెన్నల్లు పంపిణీ చేస్తూ మరణించిన వాలంటీర్ గబ్బాడ అనురాధ (26)కు ప్రభుత్వం అండగా నిలిచింది. ఆమె కుటుంబానికి సిఎం వైఎస్ జగన్ 5 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. ఆమె విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన తెలియగానే సీఎం జగన్ శనివారం అనురాధ కుటుంబానికి రూ. 5లక్షల పరిహారాన్ని ప్రకటించారని అధికారులు తెలిపారు. వాలంటీర్ మృతిపై సీఎంఓ అధికారులతో సీఎం జగన్ ఫోన్లో మాట్లాడి, ఘటన వివరాలను అడిగి తెలుసుకు న్నారన్నారు. విపత్తు సమయంలో పని చేస్తున్న వాలంటీర్లకు ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే అనూరాధ కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారాన్ని ప్రకటిస్తూ, ఈ సహాయం వెంటనే కుటుంబ సభ్యులకు అందేలా చూడాలని విశాఖ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.

సిక్కు యాత్రికులకు కరోనా పాజిటివ్

చండీఘర్,మే2(ఆర్ఎన్ఎ): పంజాబ్‌కు చెందిన 173 మంది సిక్కు యాత్రికులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. ఇప్పటికే కరోనాతో పంజాబ్‌లో 20 మంది చనిపోగా.. తాజా కేసులు సవాలుగా మారాయి. ఈ కేసులతో పంజాబ్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మార్చి నెలలో మహారాష్ట్ర నాందేడ్‌లోని గురుద్వారా హజూర్ సాహిబ్‌కు పంజాబ్ నుంచి 3,500 మంది సిక్కు యాత్రికులు వెళ్లారు. లాక్‌డౌన్ అమలుతో సిక్కు యాత్రికులందరూ నాందేడ్‌లోనే ఉండిపోయారు. కేంద్ర హోంశాఖ అనుమతితో సిక్కు యాత్రికులను ప్రత్యేక బస్సులో పంజాబ్‌కు తరలించారు. ఆ తర్వాత క్వారంటైన్‌లో ఉంచి వైద్య పరీక్షలు నిర్వహించగా 173 మందికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. సిక్కు యాత్రికులకు మహారాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు చేయకుండా, నిర్లక్ష్యం వహించడంపై పంజాబ్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుబట్టింది. ఈ ఘటనపై అకాలీదళ్ నాయకులు స్పందించారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ పంజాబ్ ఆరోగ్య శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని అకాలీదళ్ డిమాండ్ చేసింది.

దాతలు దాతృత్వం చాటుకునే సమయమిదే : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ రూరల్ , మే 2: వితరణలు, విరాళాలతో దాతలు తమ దాతృత్వాన్ని చాటుకునే మంచి సమయమిదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాల్లో మంత్రి నేడు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. పర్వతగిరి, అమ్మాపురం, తొర్రూరు, పెద్దవంగరలో మంత్రి పర్యటించారు. పర్యటనలో భాగంగా మంత్రి పర్యతగిరి ఇండ్లలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు. అమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. తొర్రూరులో వందేమాతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు 400 మందికి పౌష్టికాహారం అందజేశారు. పెద్ద వంగరలో స్థానిక ఎంపీటీసీ సిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలో కరోనా అదుపులోనే ఉందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎం కేసీఆర్ అభినందించారన్నారు.

ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఇంకుడు గుంతల ఏర్పాటుతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామన్నారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందొద్దన్నారు. రవాణా, గన్నీ బ్యాగులు, గోదాముల వంటి సమస్యలను త్వరలోనే అదిగమిస్తామన్నారు. విద్యా, వైద్య రంగాలతో పాటు సామాజిక సేవకు దిగిన వందేమాతరం ఫౌండేషన్‌ని మంత్రి అభినందించారు. తెలంగాణ జాగృతి యూత్ నాయకులు కోరబోయిన విజయ్, మారుపల్లి మాధవి తదితరులు మంత్రికి కరోనా నివారణ చర్యల్లో భాగంగా 5 వేల మాస్కులను అందజేశారు. ఈ మాస్కులను ప్రజలకు పంపిణీ చేయాల్సిందిగా కోరారు.

లాక్‌డౌన్ సరే...ప్రజల బతుకు భరోసా ఏది?

హైదరాబాద్, మే 2:రెండోవిడత లాక్‌డౌన్ ముగింపు వేళ మూడో విడతకు కేంద్రం ప్రకటన చేసింది. మూడో తేదీ తరవాత రెండో విడత ముగుస్తున్న వేళ మరో రెండు వారాలపాటు లాక్‌డౌన్‌ను పొడిగించింది. రెడ్,ఆరెంజ్, గ్రీన్ జోన్లను ప్రకటించింది. కొన్ని సడలింపులను ఇచ్చింది. మొత్తంగా మే నెలాఖరు వరకు ఇది కొనసాగవచ్చన్న సూచనలు వస్తున్నాయి. మూడో విడత లాక్‌డౌన్ ప్రకటించిన నేపథ్యంలో సడలింపులతో ఊరటనిచ్చే ప్రయత్నం చేస్తోంది. అయితే ప్రజల ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా లాక్‌డౌన్ పొడిగించక తప్పలేదని అంటున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడడం ఎంత ముఖ్యమో...వారు బతకడానికి అవకాశాలు కల్పించడం కూడా అంతే ముఖ్యం. ఈ దిశగా ప్రభుత్వం ఎలాంటి ఆలోచనా చేయడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లాక్‌డౌన్‌లు పొడిగిస్తూ పోతున్నాయి. పేదలకు నిత్యావసరాలు అందిస్తున్నాయి. వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాయి. వీరంతా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండడమో లేక జన్‌ధన్ ఖాతాలు కలిగి ఉన్నవారో మాత్రమే కావడం గమనార్హం. అయితే ఈ కోవలోకి రాని అనేక రంగాల ప్రజలు ఉన్నారు. వీరి సంఖ్య కూడా కోట్లలో ఉంటుంది. కొన్ని రకాల సడలింపులు కేంద్రం ప్రకటించడం, రాష్ట్రాలు కూడా స్వయంగా గ్రామీణ ప్రాంతాలలో ఉత్పాదక, పారిశ్రామిక కార్యక్రమాలకు అనుమతి ంచడం వాతావరణంలో సానుకూల మార్పును సూచిస్తున్నది. ప్రధానంగా వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు కొంత ఊరట దక్కనుంది. దేశవ్యాప్తంగా కరోనా వ్యాధిగ్రస్తుల సంఖ్య, మరణాల సంఖ్య పెరిగిపోతూనే ఉన్న తరుణంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు పాటించక తప్పనిస్థితి ఏర్పడింది. ఎల్లకాలం లాక్‌డౌన్ కొనసాగించడం సాధ్యం కాదనే విషయం తెలిసీ కూడా ఆయా రాంగాలను ఆదుకునేందుకు ఆర్థిక ప్యాకేజీలు ప్రకటించాల్సి ఉన్నా ఎందుకనో కేంద్రం ఆ దిశగా ప్రకటనలు చేయడం లేదు. రిజర్వ్ బ్యాంక్ కూడా ఈ దిశగా ఆలోచన చేయడం లేదు. ఆర్థిక రంగ నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించడం లేదు. ప్రభుత్వ దృష్టిలో లేని అనేక రంగాల ప్రజలు లాక్‌డౌన్‌తో ఉద్యోగాలు కోల్పోయారు. ఉపాధి కోల్పారు. చిన్నిచిన్న వ్యాపారాలు చేసుకునే వారు రోడ్డున పడ్డారు. టీ అమ్ముకునే వాళ్లు మొదలు పెడితే, టిఫిన్ సెంటర్లు, పాన్ షాపులు, వెల్డింగ్ షాపులు, తట్టలు బుట్టలు అమ్ముకునే వారు ఇలా ఒక్క రంగమంటూ కాకుండా అనేక రంగాల్లో ప్రజలు గవ్వ ఆదాయం లేకుండా కట్టుబట్టలతో లాక్‌డౌన్ కారణంగా ఇళ్లలో పడిగాపులు పడుతున్నారు. వీరంతా చిన్న మొత్తాల్లో అప్పులు తీసుకుని తమ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. ఈ రంగాలకు చెందిన ప్రజలకు ఇప్పుడు అప్పుల భారం పెరుగుతోంది. రోజువారి జీవనం కోసం మళ్లీ అప్పులు చేసుకోవాల్సి వస్తోంది. ప్రధానంగా ఈ రంగాలను ఏరకంగా ఆదుకోబోతున్నదీ కేంద్రం చెప్పడం లేదు. వీరు బ్యాంకుల్లో తీసుకున్న రుణాల సంగతేంటన్నది చెప్పడం లేదు. వ్యాధులు, మరణాల రేటు, మన దేశంలో ప్రమాదకరంగా లేదని, అనేక జిల్లాలు వ్యాధిరహితంగా మారిపోతున్నాయని గుర్తించి గ్రీన్‌జోన్లు ప్రకటించారు. పాక్షికంగా జనజీవనాన్ని యథాస్థితికి తేవడమే సమంజసమని కేంద్రం భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. అందుకే సడలింపులు ఇచ్చి కార్మికులను వారి స్వస్థలాలకు పంపించే ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాధి వ్యాప్తి గురించి, లాక్‌డౌన్ నుంచి నిష్క్రమణ వ్యూహం గురించి కేంద్ర,రాష్ట్రాలు పారదర్శకతను పాటించడంతో పాటు ప్రజలను ఏ విధంగా ఆదుకోబోతున్నారో చెప్పాలి. లాక్‌డౌన్ వల్ల ఏర్పడిన పరిస్థితుల కారణంగా అసంఖ్యాకులకు కష్టనష్టాలు వెన్నాడుతున్నాయి. కరోనా నుంచి కాపడడం ఎలా ఉన్నా బతకడం ఎలా అన్న భయం ఇప్పుడు ప్రజలను వేధిస్తోంది. లాక్‌డౌన్ ఎత్తేసినా వారు ఎలా బతకగలరన్న అంచాన వేయడం లేదు. అల్పాదాయ వర్గాల వారికి, ఏ రోజుకారోజు సంపాదించుకునేవారికి ఈ లాక్‌డౌన్ తీరని వేదన

మిగిల్చింది. . జనజీవనం అంతా స్తంభించడంతో, రవాణా సదుపాయాలు లేక, వైద్యసదుపాయాలు అందక కలుగుతున్న ఇబ్బందులు సరే సరి. దేశమంతా స్తంభించిపోతే, ఇంత పెద్దసంఖ్యలో వలస కార్మికులు ఇళ్లదారి పడతారని, అదొక పెనుసమస్య అవుతుందని, ఇంతకుముందు మనకు తెలియదు. వారిని ఇప్పుడు స్వస్థలాలకు పంపే నిర్ణయం తీసుకున్నా వారికి ఉపాధి ఎలా కల్పిస్తారన్నది కూడా చెప్పడంలేదు. లాక్‌డౌన్ విధించిన ప్రభుత్వం ప్రజలను ఆదుకునేందుకు వివేకవంతమయిన నిర్ణయాలు తీసుకోవడం లేదన్న సత్యాన్ని వలసకార్మికులు రోడ్డెక్కడంతో తెలియవచ్చింది. ప్రస్తుత విపత్కర పరిస్థితి, దాని పరిష్కారాల విషయమై బహిరంగ చర్చ, విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. వివిధ రంగాల ప్రతినిధుల, నిపుణుల, మేధావులతో సంప్రదింపులు చేపట్టాలి. కేవలం రాజకీయ నాయకత్వం సందేశాలివ్వడం, బ్యూరోక్రాట్లు, పోలీసులు అమలుచేయడం వల్ల ప్రజల బాధలు తీరవు. ఇది ఒకటి రెండు నెలల్లో తీరిపోయే సమస్య కాదు. ఈ లాక్‌డౌన్ ప్రజలను కనీసం రెండేళ్ల వెనక్కి తీసుకుని పోయింది. ఆర్థికంగా వారిని అథఃపాతాళానిఇక తొక్కి వేసింది. ఈ క్రమంలో ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగున ఉన్న శ్రేణుల ప్రయోజనాలు ఎలా నెరవేరుతాయన్న ప్రశ్న వస్తోంది. చదువులు, వ్యాపారాలు, ఉద్యోగాలు, వినోదాలు అన్నీ మంటగలిశాయి. ఈ రంగాలను నమ్ముకున్న వారంతా ఉపాధి కోల్పోయారు. ఇలాంటి వారికి జీవనోపాధి సంక్షోభం ప్రధాన మైనది. క్షేత్రస్థాయి పరిశీలన,సూక్ష్మస్థాయి ఆచరణ రెండూ ఆచరించాలి. పర్యాటకులు, తీర్థయాత్రలకు వెళ్లి వివిధ రాష్ట్రాల్లో చిక్కుకున్నవారు, చదువుల నిమిత్తం వేరే రాష్ట్రాల్లోవుంటున్న విద్యార్థులు కూడా తమ సొంత గూళ్లకు చేరడానికి అవకాశం ఏర్పడింది. ఆయా రంగాలకు ఎలాంటి ఊతం ఇవ్వబోతున్నారో చర్చించాలి. ఆయా రంగాల ప్రజలు భయాందోళనలు తొలగించాలి. అప్పుడే ప్రభుత్వంపై విశ్వాసం ఏర్పడుతుంది. లేకుంటే కరోనా చావులను మించి ఆత్మహత్యలకు ప్రభుత్వం కారణం కాగలదు.

ఊరు చేరుకున్న కార్మికులకు ఉపాధి దక్కేనా?

వారి కోసం సరికొత్త ప్రణాళిక చేయాల్సిందే

న్యూఢిల్లీ,మే2(ఆర్ఎన్ఎ): కేంద్రం ఇచ్చిన వెసలుబాటుతో మేడే రోజులు వలస కార్మికులకు సొంతూళ్లకు పయనమయ్యారు. ఎవరికి వారు తమ ఊరు చేరుకుంటే చాలన్న ధోరణిలో ఆనందంగా ఉన్నారు. గత నెలరోజులుగా వీరు అనుభవించిన క్షోభ వర్ణనాతీతం. వలసవచ్చిన వారికి మళ్లీ తాము ఉన్నచోట ఉపాధి దొరకుతుందన్న భరోసా లేకుండా పోయింది. ప్రభుత్వం లేదా సంస్థలు కూడా అలాంటి హామీ ఇవ్వలేదు. లాక్‌డౌన్ ముగిశాక ఇక్కడే మళ్లీ యథావిధిగా పనులు చేసుకోవచ్చన్న నమ్మకం లేకుండా పోయింది. ప్రభుత్వాలు కూడా ఆ మేరకు ప్రకటన చేయలేదు. అందుకే కూలీలంతా ఉన్న ఊరుకు పోతే చాలన్న ధరోణితో పిల్లాపాపలతో కదిలి వెళ్లారు. లాక్‌డౌన్ ఎంతకాలం ఉంటుంది...ఆ తరవాత పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేని స్థితిలో అటు ప్రభుత్వాలు, ఇటు వివిధ రంగాల పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయి.

ఏమేరకు సమస్య పరిష్కారమవ ుతుందన్న భరోసా లేదు. వలస జీవులకు పని ఉంటేనే పూట గడుస్తుంది. అందుకే వారు లాక్‌డౌన్‌ను, కరోనా భయాలను, వందల కిలోమీటర్ల నడకను సైతం లెక్కచేయకుండా సొంతూళ్లకు బయలుదరారు. ఎన్నాళ్లుగానో నగరాన్నీ, పట్టణాన్నీ ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్నవారు. కానీ హఠాత్తుగా ఎవరికీ ఏమీ కానివారయ్యారు. బతకడా నికి ఏమాత్రం సౌకర్యవంతంగా లేని గూడును కూడా ఖాళీ చేయమనే యజమానులు, సర్వం స్తంభించిపోవడంతో జేబులోవున్న కొద్ది సొమ్మూ ఖాళీ అయ్యే స్థితి వలసజీవులను వేదనకు గురిచేసింది. అంతకుమించి స్వస్థలాల్లో తమ వాళ్లను గురించిన బెంగ వారిని మరింత కుంగదీసింది. కొందరు వెనకా ముందూ ఆలోచించకుండా వెనువెంటనే నడకదారి పట్టారు. వెళ్లాల్సిన దూరం వందల కిలోమీటర్లా, వేల కిలోమీటర్లా... గమ్యం చేరగలమా, లేదా వంటి ప్రశ్నలేమీ వారు వేసుకోలేదు. నడక దారిలో కొందరు అలసిపోయి నరకదారి పట్టాల్సి వచ్చింది. ఒంట్లో సత్తువ తగ్గి, తినడానికేమీ దొరక్క, చివరకు దప్పిక తీర్చుకునే దారి కూడా లేక 25మంది మరణించారని లెక్కలు చెబుతున్నాయి. ఇవన్నీ కూడా ప్రభుత్వాలకు గుణపాఠాలు కావాలి. అందులో పన్నెండేళ్ల బాలిక మొదలుకొని యువకులు, వృద్ధులవరకూ ఎందరో వున్నారు. ఈ వలస జీవులు దశాబ్దాల తరబడి ఆయా నగరాలనూ, పట్టణాలనూ ఆధారం చేసుకుని జీవనం సాగిస్తూ వస్తున్నారు. హఠాత్తుగా లాక్‌డౌన్ ప్రకటించడంతో వారి గూడు చెదరి పోయింది. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకునేందుకు చేసిన ప్రయత్నాలు కొందరిని చేరలేదు. పల్లెల నుంచి పట్టణాలకూ, నగరాలకూ వలస వెళ్లినవారు మొత్తం 12 కోట్లమంది వుంటారని అంచనా. వీరు చిందించిన స్వేదం వల్ల ఇవాళ పట్టణాలు వెలుగు చూస్తున్నాయి. ఆకాశహర్మ్యాలు నిర్మితం అవుతున్నాయి. దేశ సంపద సృష్టిలో వీరిది ఎనలేని పాత్ర అనడంలో సందేహం లేదు. దశాబ్దాలుగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నవారి సంక్షేమానికి అవసరమైన చట్టాలు సరిగా లేకపోవడం, వున్నవాటిని కూడా సమర్థవంతంగా అమలు చేయని ప్రభుత్వాల వైఖరి కార్మికులను ఈ సంక్షోభ సమయంలో నిస్సహాయుల్ని చేశాయి. వలసజీవులకు ఆహారపదార్థాలు అందించ్‌డంతోపాటు మందులు వగైరా సమకూర్చ లేకపోయారు. అందుకే వీరంతా స్వస్థలా లకు పయనమయ్యారు. ఇప్పుడు ఈకోట్లాది మందికి ఆయా ప్రాంతాల్లో ఉపాధి చూ పాల్సిన బాధ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ఈ మేరకు ప్రణాళికలు సాగాలి. లేకుంటే గ్రామాల్లో కొత్త సమస్యలు రాగలవు.

'గురు స్మరణలో' పుస్తకాన్ని ఆవిష్కరించిన జగన్

అమరావతి,మే2(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'గురు స్మరణలో' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ భాషా శాస్త్రవేత్త, సీనియర్ పాత్రికేయుడు బూదరాజు రాధాకృష్ణ 88వ జయంతి సందర్భంగా ఆయన శిష్య బృందం రూపొందించిన కవితా సంకలనం 'గురు స్మరణలో' పుస్తకాన్ని సీఎం జగన్ శనివారం క్యాంప్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరణ చేశారు. పత్రికా రంగానికి, తెలుగు భాషకు బూదరాజు సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ

కార్యక్రమంలో ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, కమ్యూనికేషన్స్ సలహాదారు జీవీడీ కృష్ణ మోహన్ పాల్గొన్నారు. కాగా 'బూరా బృందం' గా పిలుచుకునే బూదరాజు శిష్యులు పి.మధుసూదన్, ముని సురేష్ పిళ్ళె, ఎస్.రాము ఈ సంకలనాన్ని అందుబాబులోకి తీసుకువచ్చారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ... కరోనా నేపథ్యంలో ఈ కార్యక్రమానికి తాము హాజరు కాలేకపోయామని అన్నారు.

కరోనాకు డ్రగ్ తయారీలో ముందడుగు

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అమెరికన్ ఔషధసంస్థ

వాషింగ్టన్,మే2(ఆర్ఎన్ఎ): నోవెల్ కరోస్ చికిత్స కోసం రెమ్‌డిసివిర్ ఔషధానికి అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎబోలా వ్యాధి చికిత్సలో ఈ డ్రగ్‌ను వినియోగిస్తున్నారు. తీవ్రమైన కోవిడ్19 లక్షణాలు ఉన్నవారికి రెమ్‌డిసివిర్ యాంటీ వైరల్ ఔషధాన్ని ఇచ్చేందుకు అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ ఆమోదం తెలిపింది. తీవ్ర అనారోగ్యానికి గురైన వారికి ఈ డ్రగ్ ఇవ్వడం వల్ల వాళ్లు తొందరగా కోలుకున్నట్లు ఎఫ్‌డీఏ గుర్తించింది. కానీ రెమ్‌డిసివిర్‌ను సునిశితంగా పరిశీలించనున్నట్లు ఎఫ్‌డీఏ చెప్పింది. ఎబోలా వ్యాధి చికిత్స కోసం గిలీడ్ ఫార్మసీ కంపెనీ ఈ ఔషధాన్ని ఉత్పత్తి చేసింది. కానీ దీన్ని మ్యాజిక్ బు÷-లలెట్‌గా చూడకూడదని వార్నింగ్ కూడా ఇచ్చారు. గిలీడ్ కంపెనీ సుమారు 15 లక్షల ఔషధాలను ఇవ్వనున్నట్లు ఆ సంస్థ సీఈవో డానియల్.. అధ్యక్షుడు ట్రంప్‌కు వెల్లడించారు. ఎఫ్‌డీఏ కమిషనర్ స్టీఫెన్ హాన్ కూడా ఎబోలా డ్రగ్‌కు ఓకే చెప్పేశారు. కోవిడ్19 చికిత్స కోసం ఇది తొలి ఆమోదిత ఔషధమన్నారు. దీని పట్ల గర్వంగా ఫీలవుతున్నట్లు ఆయన తెలిపారు. అమెరికాలో జరిగిన క్లినికల్ ట్రయల్స్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ మందు చాలా స్పష్టమైన పనితీరును కనబరిచినట్టు ప్రముఖ అమెరికా శాస్త్రవేత్త ఆంథొనీ ఫౌచీ వ్యాఖ్యానించారు. కేవలం ప్రథామిక చికిత్స తీసుకున్న కరోనా రోగులతో పోలిస్తే.. రిమ్‌డిసివిర్ తీసుకున్న వారు 30 శాతం తొందరగా కోలుకున్నట్టు ఈ అధ్యయనంలో బయటపడిందన్నారు. అమెరికా అంటు వ్యాధుల పరిశోధన సంస్థ ఆధ్వర్

కిమ్‌తో త్వరలో మాట్లాడుతా:ట్రంప్

వాషింగ్టన్, మే2: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ అతి త్వరలో మాట్లాడుతానని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ తెలిపారు. ఈ వారాంతంలో మాట్లాడతానని స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సరైన సమయంలో తెలియజేస్తామని వైట్‌హౌస్ తెలిపింది. కిమ్ ఆరోగ్య పరిస్థితి విషమించిందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న క్రమంలో.. సుమారు మూడు వారాల తర్వాత ప్రజల ముందుకు ఆయన వచ్చినట్లు కొరియా మీడియా పలు ఫొటోలు పోస్ట్ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనతో మాట్లాడాలని ట్రంప్ నిర్ణయించుకున్నారు. కాగా కరోనా నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ గత నెల రోజుల నుంచి అధికారిక నివాసం శ్వేతసౌధంలోనే ఉంటున్నారు. అక్కడి నుంచే మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే, ఈ వారం చివర్లో మేరీల్యాండ్‌లో జరగనున్న క్యాంప్ డేవిడ్ ప్రెసిడెన్షియల్ రిట్రీట్‌కు ఆయన వెళ్లనున్నట్లు శ్వేతసౌధం తెలిపింది. అక్కడ జరిగే బిజినెస్ మీట్‌లో పలువురు విదేశీ ప్రతినిధులతో ట్రంప్ సమావేశాలు జరుపుతారు. అలాగే పలువురు దేశాధినేతలతో ఫోన్‌లో చర్చలు జరపనున్నారు.

ఇమ్యూనైజేషన్ కార్యక్రమం కొనసాగించాలి

-అధికారులకు మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆదేశాలు

సూర్యాపేట,మే2(ఆర్ఎన్ఎ): ప్రతి బుధ, శనివారాల్లో చిన్న పిల్లలకు ఇచ్చే ఇమ్యునైజేషన్ ఇక ముందు కూడా కొనసాగించాలని అధికారులను విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఆదేశించారు. సూర్యాపేట పట్టణంలోని కంటైన్‌మెంట్ జోన్లను మినహాయించి నాలుగు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లతో పాటు వైద్యారోగ్య శాఖ సిబ్బంది.. చిన్న పిల్లల నివాసాలకు వెళ్లి వారికి ఇమ్యునైజేషన్ చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బంది విధిగా మాస్కులు, గ్లౌసులతో పాటు బూట్లు ధరించాల్సిందేనని మంత్రి ఆదేశించారు. కరోనా వైరస్ నేపథ్యంలో సంభవించిన పరిణామాలను దృష్టిలో ఉంచుని కొత్తగా మరో 10 కూరగాయల మార్కెట్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సంబంధిత అధికారులను మంత్రి జగదీశ్ రెడ్డి ఆదేశించారు. సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో మంత్రి జగదీష్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరోనా వైరస్ కట్టడిలో అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలు బాగున్నాయని ప్రశంసించారు. కరోనా వైరస్ ప్రబలకుండా ఉండేందుకు గానూ డ్రోన్‌ల ద్వారా సోడియం హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారీ చేయడం ప్రారంభించినట్లు తెలిపారు. లాక్‌డౌన్ వల్లే కరోనాను అరికట్టగలిగామని మంత్రి పేర్కొన్నారు.

చిన్నపిల్లల వైద్యుడు సుదర్శన్ రెడ్డి మృతి

హైదరాబాద్,మే2(ఆర్ఎన్ఎ): ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు, నీలోఫర్ ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ సుదర్శన్ రెడ్డి మృతి చెందారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణుడిగా సుదర్శన్ రెడ్డి పేరొందారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సుదర్శన్ రెడ్డి శుక్రవారం తుదిశ్వాస విడిచారు. సుదర్శన్ రెడ్డి మృతిపట్ల పలువురు డాక్టర్లు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

డాక్టర్లను అభినందించిన తీరు అమోఘం

-ట్విట్టర్‌లో ప్రధాని ప్రశంసలు

న్యూఢిల్లీ,మే2(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి భారత్‌ను భయకంపితులను చేస్తోంది. దేశవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి శరవేగంగా విస్తరిస్తోంది. భారత్‌లోని అన్ని రాష్ట్రాలపై కోవిడ్ పంజా విసురుతున్న వేళ..పోలీసులు, డాక్టర్లు, పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివి. వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు వారు పడుతున్న శ్రమ ఎనలేనిది. ఆ క్రమంలో కొన్ని చోట్ల వైద్యులపై కొందరు దాడులకు పాల్పడుతుండగా, మరికొన్ని చోట్ల వారి సేవలకు పూలభిషేకం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోను ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ లో పంచుకున్నారు. ఓ మహిళా డాక్టర్ చేసిన సేవలకు ఆమె ఉంటున్న అపార్ట్‌మెంట్ వాసులు ఎంతగానో సన్మానించారు. ఒకటి కాదు, రెండు కాదు..ఏకంగా 20 రోజుల పాటు ఇంటి ముఖం చూడకుండా కరోనా పేషెంట్లకు ఐసీయూలో వైద్య సేవలు అందించినో లేడీ డాక్టర్ ఇంటికి వచ్చిన వేళ ఆమెకు అపూర్వ స్వాగతం లభించింది. ఆ వైద్యురాలు తాను నివసిస్తున్న అపార్ట్ మెంట్ వద్దకు రాగానే ఒక్కసారిగా తీవ్ర భావోద్వేగాలకు లోనై ఆనంద భాష్పాలు రాల్చడం వీడియోలో చూడొచ్చు. అపార్ట్ మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు ఆమెపై పూలవర్షం కురిపిస్తూ లోనికి ఆహ్వానించారు. చిన్నా..పెద్దా ప్లకార్డులతో ఆమె ధైర్యసాహసాలను కొనియాడుతూ.. ఆత్మీయతను చాటారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ప్రధాని మోదీ దానిపై స్పందించారు. ఇలాంటివి చూస్తుంటే మనసంతా ఆనందంతో నిండిపోతుందని తెలిపారు. భారతదేశ స్ఫూర్తి అంటే ఇదేనని, మనం కొవిడ్-19తో ధైర్యంగా పోరాడుతున్నామని వివరించారు. అత్యంత ప్రమాదకర వైరస్ తో ముందు నిలిచి పోరాడుతున్న ఇలాంటి వారు ఎప్పటికీ గర్వించేలా చేస్తున్నారని కొనియాడారు.

12మంది తబ్లిగీల జైలుకు తరలింపు

లక్నో,మే1(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతోంది. ఈ సమయంలో తాజాగా 12మంది తబ్లిగీలను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు జైలుకు తరలించారు. వీరిలో తొమ్మిది మంది థాయ్‌లాండ్ దేశస్థులు కాగా మిగతావారు తమిళనాడుకు చెందినవారు ఉన్నారు. దిల్లీ మర్కజ్ సమావేశానికి హాజరై వచ్చిన అనంతరం ఓ మసీదులో తలదాచుకున్న వీరిని ఏప్రిల్ 2వ తేదీన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరందరికీ వైద్యపరీక్షలు నిర్వహించగా ఒకరికి కరోనా పాజిటివ్ తేలింది. దీంతో అతన్ని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా.. మిగతా వారిని క్వారంటైన్‌లో ఉంచి పరీక్షించారు. అయితే తాజాగా చికిత్స పొందుతున్న వ్యక్తిని మళ్లీ పరీక్షించగా రిపోర్టులో నెగటివ్ వచ్చింది. ఇక మిగతావారందరికీ 28రోజుల క్వారంటైన్ గడువు ముగియడంతో వీరిని షాజాహాన్‌పూర్‌లోని తాత్కాలిక జైలుకు తరలించారు. కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే వీరందరి పాసుపోర్టులను సీజ్ చేశామని షాజాహాన్‌పూర్ జిల్లా సూపరింటెండెంట్ దినేష్ త్రిపాఠి వెల్లడించారు. ఇదిలాఉంటే, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇప్పటివరకు 2203పాజిటివ్ కేసులు నమోదు కాగా 39మంది ప్రాణాలు కోల్పోయారు.

బాలుడిపై అత్యాచారం..ఆపై నిప్పు

-సకాలంలో రక్షించి ఆస్పత్రిలో చేర్చిన పోలీసులు

లక్నో,మే2(ఆర్ఎన్ఎ): ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. పదేళ్ల బాలుడిపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడి, బతికుండగానే నిప్పంటించిన దారుణ ఘటన యూపీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగరాలోని కరేలి ప్రాంతంలో నివసిస్తున్న సల్మాన్ అనే 22 ఏళ్ల యువకుడు బుధవారం ఓ మైనర్ బాలుడిని ఆడుకుందామని పిలిచి ఎవరూ లేని ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. భయంతో పిల్లవాడు కేకలు వేయడంతో ఆగ్రహించిన దుండగుడు ఆ బాలుడి గొంతు నులుముతూ, కత్తితో కోసేందుకు ప్రయత్నించాడు. దీంతో మైనర్ కొన్ని సెకన్ల పాటు స్పృహ కోల్పోయాడు. బాలుడు చనిపోయాడని భావించిన నిందితుడు సల్మాన్.. పొదల్లోకి లాక్కెళ్లి నిప్పంటించి పరారయ్యాడు. మంటలంటుకోగానే పిల్లవాడు సాయం కోసం కేకలు వేయగా.. స్థానికులు వచ్చి కాపాడి ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడు పిల్లవాడిని సోడోమైజ్ చేయడానికి ప్రయత్నించిన మొదటి కేసు ఇది అని పోలీసులు తెలిపారు. బాలుడికి పొత్తికడుపులో గాయాలయ్యాయని, కోలుకుంటున్నాడని తెలిపారు.

సరిహద్దు చెక్‌పోస్ట్ పరిశీలించిన మంత్రి

నారాయణపేట,మే2(ఆర్ఎన్ఎ): జిల్లాలోని ఎక్‌లాస్‌పూర్ గ్రామంలో ఉన్న తెలంగాణ-కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టును రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. సరిహద్దు ప్రాంతం కావునా రాకపోకల విషయంలో పటిష్ట నిఘా అమలు చేయాలని పేర్కొన్నారు. అంతకుక్రితం మంత్రి ఎక్‌లాస్‌పూర్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు మాస్కులు, శానిటైజర్లను పంపిణీ చేశారు. నారాయణపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందజేశారు. సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతోనే రాష్ట్రంలో కరోనా వైరస్ తగ్గుముఖం పట్టిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఇదే ఒరవడి కొనసాగితే మే 15లోపు కేసుల నమోదు పూర్తిగా తగ్గిపోయే అవకాశముందన్నారు.

నల్లగొండ పట్టణంలో కరోనా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి.చిత్రంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో అదుపులో

పన్నెండు రోజుల నుంచి కొత్తగా కేసులేమి లేవు

నల్లగొండలో పర్యటించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నల్లగొండ,మే2(ఆర్ఎన్ఎ): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరోనా అదుపులోనే ఉందని మంత్రి జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే నల్లగొండ జిల్లా ఆరెంజ్ జోన్, యాదాద్రి గ్రీన్‌జోన్‌లో ఉన్నాయన్నారు. వివిధ ప్రాంతాల్లో ఆయన శనివారం పర్యటించి పరిస్థితిని తెలుసుకున్నారు. రెడ్‌జోన్‌లో ఉన్న సూర్యాపేటలోనే పూర్తి అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. ఇక్కడ గత పన్నెండు రోజుల నుంచి కొత్తగా కేసులేమి లేవని మంత్రి చెప్పారు. జిల్లాలో 800 పైగా టెస్టులు చేసామని...ఇక్కడ టెస్టులు చేయడం లేదు కాబట్టి కేసులు రావడం లేదనడంలో అర్థం లేదన్నారు. ఏవ గాత్రం అనుమానిత లక్షణాలు ఉన్నా ఐసోలేషన్‌కు తరలిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలు లాక్‌డౌన్‌కు పూర్తిగా సహకరిస్తు న్నారన్నారు. ఇతర ప్రాంతాల్లోని వలస కార్మి కులను తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుత న్నాయని...ఏపీ బార్డర్‌లో వలస కార్మికుల రాకపోకలకు తెలంగాణ వైపు నుంచి ఇబ్బం దులు లేకుండా చర్యలు చేపట్టామని చెప్పారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని కంటైన్మెంట్ జోన్ మిర్‌బాగ్ కాలనీలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్ రెడ్డి నేడు పర్యటించారు. క్షేత్రస్థాయిలో కలియతిరిగిన మంత్రి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... కరోనా కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో కరోనా అదుపులో ఉందన్నారు. గత 16 రోజులుగా కొత్త కేసు నమోదు కాలేదని తెలిపారు. కరోనా కట్టడికి ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్‌కు ప్రజలు సహకరిస్తున్నారన్నారు. మరికొన్ని రోజులు ప్రజలు ఇదేవిధంగా ప్రభుత్వానికి సహకరిం చాలని కోరారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అగ్రస్థానంలో ఉందని మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. కొండల్‌రావు, జిల్లా సర్వెలెన్స్ అధికారి డా. రాహుల్, ఆర్‌డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ నాగార్జున పాల్గొన్నారు.

ఎపిలోకి అనుమతించని పోలీసులు

అద్దంకి రహదారివద్ద వలసకూలీల నిబంధనలు పాటించని వారిని క్వారంటైన్‌కు తరలిస్తామన్న పోలీసులు

నల్లగొండ/ విజయవాడ,మే2(ఆర్ఎన్ఎ): జిల్లాలోని నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై వాడపల్లి రాష్ట్ర సరిహద్దు వద్ద వలస కూలీలు ఆందోళనకు దిగారు. హైదరాబాద్ నుండి వాడపల్లికి చేరుకున్న 100 మంది వలస కూలీలను ఆంధ్రా సరిహద్దులోకి అనుమతించేందుకు ఏపీ పోలీసులు నిరాకరించారు. కేంద్ర ప్రభుత్వం కూలీలను సొంత రాష్ట్రానికే పంపించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసినా తమను ఏపీ పోలీసు అనుమతించలేదంటూ వలస కూలీలు ఆందోళన దిగారు. దీంతో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. ఇదిలావుంటే లాక్‌డౌన్ మూర్తిస్థాయిలో అమలవుతుందని విజయవాడ డీసీపీ హర్షవర్ధన్ తెలిపారు. నిబంధనలు పాటించని వారిని క్వారంటైన్ కేంద్రాలకు తరలిస్తున్నామని పేర్కొన్నారు. హాట్ స్పాట్ ప్రాంతాల్లో కఠిన చర్యలు చేపట్టడంతో క్రమంగా కరోనా కేసులు తగ్గుముఖం పట్టాయని వివరించారు. డ్రోన్, సీసీ కెమెరాలతో నిఘా ఉంచి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, అనవసరంగా రోడ్లపైకి వచ్చే వారి ద్విచక్రవాహనాలు సీజ్ చేయడంతో కొంత వరకు పరిస్థితిని అదుపుచేశామని అన్నారు. ఇక పడమటలో పోలీసులు ల్యాండ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కరోనా వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని రెడ్ జోన్ ప్రాంతాల్లో ప్రజలెవరూ ఇళ్లనుంచి బయటకు రావొద్దని కోరారు. ప్రభుత్వాలు సూచించే జాగ్రత్తలను ప్రజలందరూ పాటించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతుండటంతో కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్య రాకపోకలను పూర్తి స్థాయిలో నియంత్రించాలని అధికారులు నిర్ణయించారు. కేవలం పోలీస్ పాసులు ఉన్నవారినీ, ఉద్యోగులను మాత్రమే అనుమతిస్తారు. కృష్ణా జిల్లాలో మొత్తం 246 పాజిటివ్ కేసులు ఉండగా, గుంటూరు జిల్లాలో 306 ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఇరు జిల్లాల మధ్య వాహనాల రాకపోకలను మరింత కఠినంగా నియంత్రించాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే ప్రకాశం బ్యారేజీని పూర్తిగా మూసేశారు. కనకదుర్గమ్మ వారధి వద్ద కొత్తగా చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. పోలీసులు జారీ చేసిన పాస్‌లు ఉన్న వాహనాలను మాత్రమే అనుమతి స్తామని చెప్పారు. ఇతర వాహనాలు వారధి దాటి వచ్చినా సీజ్ చేస్తామని హెచ్చరిస్తున్నారు. కాగా, నిత్యావసరాల సరుకుల రవాణాకు రాకపోకలు సాగిస్తున్న లారీల్లో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ సత్యానందం లారీ యజమానులకు స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లొచ్చిన డ్రైవర్లు బయట తిరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

లాక్‌డౌన్ సడలింపులపై కార్యాచరణ

వలసలు వీడి వచ్చే వారి రాకపై ప్రణాళిక క్వారంటైన్‌లో ఆహారం,తదితర సదుపాయాలు కల్పించాలి కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న సందర్భంగా సిఎం జగన్ సమీక్ష

అమరావతి,మే2(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ సడలింపుల నేపథ్యంలో విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేఅవకాశాలున్నందున అనుసరించాల్సిన విధానంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనిపై పూర్తిస్థాయిలో కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. క్వారంటైన్‌లో అందించాల్సిన సదుపాయాలు, వసతిపై ఇప్పటి నుంచే దృష్టిపెట్టాలని, వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్నవారి విషయంలో కూడా సరైన విధానాన్ని అనుసరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కరోనా వైరస్ కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిడ్-19 నివారణా చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించారు. అలాగే ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రజలను స్క్రీనింగ్ చేయడం, అవసరమైన వారిని క్వారంటైన్‌కు తరలించడం తదితర అంశాలపై ఆన్నతాధికారులతో ముఖ్యమంత్రి విస్తృతంగా చర్చ జరిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. క్వారంటైన్ కేంద్రాల్లో సదుపాయాలు, పారిశుద్ధ్యం, భోజనం తదితర అంశాలపై క్రమం తప్పకుండా సమీక్ష చేయాలని ఆదేశించారు. వీటిపై ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని సీనియర్ ఐఎఎస్ అధికారి కృష్ణబాబుకు సూచించారు. సదుపాయాలు, పారిశుద్ధ్యం, భోజనం, మందులు అందు తున్నాయా లేదా అన్నదానిపై క్వారంటైన్లో ఉన్నవారి నుంచి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు తెలుసుకంటున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. క్వారంటైన్ సెంటర్లలో ఉన్న ప్రతి ఒక్కరి సెల్ నంబర్ తమ వద్ద ఉందని, కమాండ్ కంట్రోల్ నుంచి ర్యాండమ్‌గా కాల్‌చేసి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. విదేశాలనుంచి వచ్చే వారికి దాదాపుగా నాన్ కోవిడ్ సర్టిఫికెట్ ఉంటుందని, వారికి హోం క్వారంటైన్ విధిస్తామని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు తెలిపారు. అలాగే గుజరాత్ నుంచి విశాఖపట్నం, విజయనగరం నుంచి వచ్చిన మత్స్యకారులకు పూల్ శాంపిల్స్ చేసి ఫలితాల ఆధారంగా ఇళ్లకు పంపిస్తామని అన్నారు. ఇక శ్రీకాకుళం చేరుకునేవారికి కూడా సెంటర్లు ఏర్పాటుచేసి, పరీక్షలు చేసి ఫలితాల ఆధారంగా ఇళ్లకు పంపిస్తామని తెలిపారు.

కోవిడ్-19 మరణాలు తగ్గించేందుకు వ్యూహం

÷రాష్ట్రంలో ఇప్పటివరకూ 1,00,997 కోవిడ్-19 పరీక్షలు నిర్వహించామని, నిన్న ఒక్కరోజే 7902 పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి మిలియన్‌కు 1919 చొప్పున పరీక్షలు నిర్వహిస్తూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 235 క్లస్టర్లు, 79 వెరీ యాక్టివ్ క్లస్టర్లు, 68 యాక్టివ్ క్లస్టర్లు, 53 డార్మంట్ క్లస్టర్లు, 35 క్లస్టర్లలో 28 రోజుల నుంచి కేసులు లేవని అధికారులు వెల్లడించారు. కుటుంబ సర్వే ద్వారా గుర్తించిన దాదాపు 32,792 మందిలో 17,585 మందికి పరీక్షలు చేశామని, మిగిలిన వారికి 2?3 రోజుల్లో పరీక్షలు పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. వీరిలో 4వేల మంది హైరిస్క్ ఉన్నవారిగా గుర్తించినట్లు పేర్కొన్నారు. అయితే వీరికి పరీక్షలు చేసి... లక్షణాలు ఉంటే.. ముందస్తు వైద్యం అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు. కరోనా కారణంగా మరణాలు సంభవించకుండా చూడాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు సీఎంకు తెలిపారు. జిల్లాల వారీగా ప్రత్యేక నంబర్లు కేటాయిస్తున్నామని, హైరిస్క్ ఉన్నవారు శ్వాసకోసతో సంబంధిత సమస్యలతోగాని, ఇతరత్రా వ్యాధులతో బాధపడుతున్నవారు ఏమాత్రం ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే ఈ నంబర్లకు కాల్ చేస్తే.. వెంటనే వైద్యం అందించడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్న అధికారులు తెలిపారు. టెలిమెడిసన్, విలేజ్ క్లినిక్, పీహెచ్‌సీల మధ్య సరైన సమన్వయం ఉండాలన్న సీఎం జగన్ అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు అత్యంత చేరువగా ఉన్న వైద్య వ్యవస్థగా తీర్చిదిద్దాలని, టెలీమెడిసిన్‌ద్వారా ప్రిస్క్రిప్షన్ పొందడం, అక్కడనుంచి నేరుగా విలేజ్ క్లినిక్ ద్వారా మందులు సరఫరాచేయడం జరగాలన్నారు.

రైతులకు అన్యాయం జరగరాదు

ధాన్యం సేకరణ అన్ని జిల్లాల్లో చురుగ్గా సాగుతోందని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు తెలిపారు. ఒక్క కృష్ణా జిల్లాలో ధాన్యం సేకరిస్తున్న సమయంలో బస్తాకు కొంత ధాన్యాన్ని మినహాయిస్తున్నారంటూ రైతులనుంచి వచ్చిన ఫిర్యాదులపై సమావేశంలో చర్చ జరగగా.. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, సెక్రటరీ, డీజీపీ లాంటి వ్యక్తులంతా ఇదే కృష్ణా జిల్లాలో ఉన్నాసరే.. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం సరికాదన్నారు. అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని, వెంటనే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించించారు. పంటలను రోడ్డుమీద వేసిన ఘటనలు గత ప్రభుత్వ హయాంలో రోజూ కనిపించేవని, అలాంటి ఘటనలు ఈ ప్రభుత్వ హయాంలో కనిపించడానికి వీల్లేదని చెప్పిన ముఖ్యవంత్రి చీనీ, అరటి, టమోటో, మామిడి ప్రాససింగ్ ఎ÷-లాంట్లపై దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాది.. ఈ పంటల విషయంలో మళ్లీ మార్కెటింగ్ సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వివిధ స్థాయిలో వ్యవసాయ సలహామండళ్లు

రైతు భరోసా కేంద్రాలకు నెట్, విద్యుత్ సహా అన్ని సౌకర్యాలను వెంటనే కల్పించాలి. ?ఏ ఊరిలో ఏ పంట వేయాలన్న విషయాన్ని ఆర్‌బీకేల ద్వారా అవగాహన కలిగించాలి. ఏ పంట వేస్తే మార్కెట్‌లో మంచి ధరకు అమ్ముడు పోయే అవకాశాలున్నాయన్నదానిపై రైతులకు అవగాహన కలిగించాలి.

కరోనాతో పోరాడుతున్న వారికి సాల్యూట్

త్రివిధ దళాల తరఫున కృతజ్ఞతలు తెలిపిన రావత్

న్యూఢిల్లీ,మే2(ఆర్ఎన్ఎ): ప్రపంచమంతా కరోనా వైరస్‌తో పోరాడుతున్నదని, అన్ని దేశాల్లాగే భారత్ కూడా వైరస్‌కు ప్రభావితమైందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ బిపిన్ రావత్ అన్నారు. ఆర్మీ, నేవీ, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన.. కరోనా కష్ట కాలంలో ముందుండి పోరాడిన ప్రతీ ఒక్కరికీ డిఫెన్స్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. వైద్యులు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసులు, మీడియా ఇలా అందరికీ త్రివిధ దళాల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కరోనా వారియర్స్‌కు సంఘీభావం తెలుపడానికి మే 3న త్రివిధ దళాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాయని బిపిన్ రావత్ తెలిపారు. ఎయిర్‌ఫోర్స్ నేతృత్వంలో శ్రీనగర్ నుంచి తిరువనంతపురం వరకు, దిబ్రఘర్ నుంచి గుజరాత్‌లోని కచ్ వరకు వైమానిక దళాల్ల ÷÷-ల పాస్ ఉంటుందని చెప్పారు. ఆ సమయంలో విమానాల ద్వారా కొవిడ్-19 ఆస్పత్రులపై పూలను వెదజల్లనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నేవీ కూడా మే 3న యుద్ధనౌకలను పూర్తిగా లైటింగ్‌తో అలంకరించి కరోనా వారియర్స్‌కు సంఘీభావం తెలుపుతుందన్నారు. నేవీ చాపర్స్ నుంచి కొవిడ్-19 ఆస్పత్రులపై పూలవర్షం కురిపిస్తాయని చెప్పారు. ఇక ఆర్మీ తనవంతుగా మౌంటెయిన్ బ్యాండ్ ప్రదర్శనలు ఇస్తుందన్నారు. కరోనాపై పోరు సాగిస్తున్న వేళ భారత ప్రభుత్వానికి, ప్రజలకు తమ వంతు సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని సీడీఎస్ రావత్ చెప్పారు.

హెచ్-1బీ వీసాదారులకు భారీ ఊరట

రెండు నెలల సమయం ఇచ్చిన అమెరికన్ అధికారులు

వాషింగ్టన్,మే2(ఆర్ఎన్ఎ): కరోనా సంక్షోభంతో చిక్కుల్లో పడ్డ అమెరికాలోని విదేశీయులకు భారీ ఊరట దక్కింది. హెచ్1 వీసాల విషయంలో అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా సంబంధిత పత్రాలను సమర్పించాలంటూ నోటీసుల జారీ చేసిన హెచ్-1బీ వీసాదారులకు, గ్రీన్ కార్డ్ దరఖాస్తుదారులకు యుఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ శుభవార్త అందించింది. అవసరమైన పత్రాలను సమర్పించడానికి 60 రోజుల గ్రేస్ పీరియడ్ ఇస్తూ అక్కడి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో రెండు నెలలపాటు ఇమ్మిగ్రేషన్‌ను ఇటీవల నిలిపివేయడంతో గ్రీన్‌కార్డు కార్డు కోసం ఎదురు చూస్తున్నవారికి రెండు నెలల సమయం దొరికింది. అమెరికాలో గ్రీన్ కార్డు కోసం 2.5 లక్ష

చిలువేరు సౌజన్యంతో 800 కుటుంబాలకు కూరగాయలు అందజేత

యాదాద్రి భువనగిరి : కరోనా కష్టకాలంలో దాతలు తమ తోచినంతలో తోటివారికి అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు, అలేనగర్ గ్రామాల్లో దాతలు కురగాయలను అందజేశారు.

చిలువేరు లక్ష్మణ్, మిరియాల ఫణిరాజ్, చిలువేరు అలేఖ్యల సౌజన్యంతో సుమారు 8 వందల కుటుంబాలకు భువనగిరి ఎమ్మెల్యే పైల్ల శేఖర్‌రెడ్డి కూరగాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కరోనా మహమ్మారిని తరిమేందుకు ప్రజలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, జూలూరు సింగిల్‌విండో చైర్మన్ అందెల లింగం యాదవ్, జూలూరు గ్రామ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శాసన సభ్యుల ద్వారా ఎన్నికయ్యే మహారాష్ట్ర శాసనమండలి సభ్యుల ద్వైవార్షిక ఎన్నిక 2020 మే 21న నిర్వహించాలని ఈసీ నిర్ణయం

హైదరాబాద్, మే 2:మహారాష్ట్ర రాష్ట్రంలో ఎమ్మెల్యేల ద్వారా ఎన్నికయ్యే, ఖాళీగా ఉన్న 9 ఎంఎల్సి స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరిగే సాధ్యాసాధ్యాలను ఎన్నికల సంఘం ఈ రోజు సమీక్షించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ సునీల్ అరోరా (అమెరికా నుండి), ఎన్నికల కమిషనర్ శ్రీ అశోక్ లావాసా, ఎన్నికల కమిషనర్ శ్రీ సుశీల్ చంద్రతో వీడియో కాల్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

మహారాష్ట్రలో ఎంఎల్ఏల ద్వారా ఎన్నికయ్యే 9 ఎంఎల్సి సీట్లు 2020 ఏప్రిల్ 24న ఖాళీ అయ్యాయి (అనుబంధం -ఏ). కోవిడ్-19 కారణంగా ఎన్నికలను తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు 324 అధికరణ ప్రకారం వాయిదా వేస్తున్నట్టు ఈసీఐ 2020 ఏప్రిల్ 03వ తేదీన ఆదేశాలు జరీ చేసింది.

మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి 30 వ ఏప్రిల్, 2020 నాటి లేఖను ఎన్నికల కమిషన్ అందుకుంది. ఇందులో మహమ్మారిని నియంత్రించడానికి తీసుకున్న వివిధ చర్యలను సిఎస్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వ అంచనాలో, తొమ్మిది ఎంఎల్సి స్థానాలకు ఎన్నికలు సురక్షిత వాతావరణంలో జరపవచ్చు అన్నది రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం. ఈ ఎన్నికలు సామజిక దూరం పాటించేలా చర్యలు తీసుకుంటూనే, సంబంధిత అధికారులు విధించిన ఇతర షరతులకు లోబడి పూర్తి పరిశుభ్రమైన వాతావరణంలో జరిగేలా చూడడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌కు హామీ ఇచ్చింది.

మహారాష్ట్ర గౌరవ గవర్నర్ 2020 ఏప్రిల్ 30 నాటి డిఓ లేఖను కమిషన్ అందుకుంది, రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించే సాధ్యాసాధ్యాలను సూచిస్తూ సిఇసిని ఉద్దేశించి పలు అంశాలు పేర్కొన్నారు. దీనికి సంబంధించి, గవర్నర్ మహారాష్ట్ర, 2019 నవంబర్ 28 న శ్రీ ఉధవ్ బాలసాహెబ్ థాక్రే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినట్లు కూడా పేర్కొన్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల లో, అంటే 2020 మే 27వ తేదీ లోగా మహారాష్ట్ర శాసనసభలో లేదా శాసనవ ండలిలో శ్రీ థాక్రే సభ్యత్వం పొందాలని లేఖలో సూచించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితి నిలువరించేలాగే ఉందని, ప్రస్తుతం ప్రభుత్వం అనేక సడలింపులతో స్థితి గతులు మెరుగుపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందువల్ల, మొత్తం పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఎన్నికలు నిర్వహించడానికి విధివిధానాలు పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించారు.

వివిధ రాజకీయ పార్టీల విజ్ఞాపనలు కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. మహారాష్ట్ర విధానమండల్ కాంగ్రెస్ పక్ష్, శివసేన విధి మండల పక్ష్, రాష్ట్రవాది కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను నిర్వహించాలని కమిషన్ను అభ్యర్థించాయి. పైన పేర్కొన్నవన్నీపరిగణలోకి తీసుకొని, కమిషన్ గతంలో అవలంబించిన పద్ధతులను, పూర్వాపరాలను సమీక్షించింది. మాజీ ప్రధాని శ్రీ పి.వి.నరసింహారావు 1991 లో, 1996 లో శ్రీ హెచ్‌డి దేవేగౌడ కేసులలో; మరియు అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు (1991 లో రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ అశోక్ గెహెలోట్; 1997లో బీహార్ ముఖ్యమంత్రి శ్రీమతి రబ్రీ దేవి; 1993 లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విజయ్ భాస్కర్ రెడ్డి: 2017లో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి, 4 మంత్రులు; 2017లో నాగాలాండ్ ముఖ్యమంత్రి), ఇలాంటి సందర్భాల్లో రాజ్యాంగ పరమైన అంశాలు నెరవేర్చడానికి కమిషన్ ఉప ఎన్నికలు నిర్వహించింది. గతంలో ఇది స్థిరమైన పద్ధతి అని కమిషన్ గుర్తించింది. కమిషన్ ఇలా పలు అంశాలను పరిశీలించి మహారాష్ట్ర ద్వైవార్షిక ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయించింది.

కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు చర్యలు

తిరిగి వస్తున్న వలస కార్మికుల రాకతో అప్రమత్తం

ప్రతి గ్రామంలో 10 మందికి క్వారంటైన్ ఉండేలా చర్యలు

ఒడిషా కార్మికుల సమస్యపై సిఎం నవీన్ పట్నాయక్, కేంద్రమంత్రితో చర్చ

-అధికారులతో సమీక్షించిన సిఎం వైఎస్ జగన్

లక్షకు తగ్గకుండా బెడ్లు సిద్ధం చేయాలని ఆదేశం

అమరావతి,మే2(ఆర్ఎన్ఎ): కేంద్రహోంశాఖ ఇచ్చిన సూచనల మేరకు ఎక్కడెక్కడ కంటైన్‌మెంట్ జోన్లు ఉండాలి అన్నదాన్ని గుర్తించి, అక్కడ అనుసరించాల్సిన విధానాలపై విధివిధానాలను సీఎం ఆదేశం మేరకు అధికారులు తయారుచేస్తున్నారు. కోవిడ్ -19 నివారణా చర్యలపై సీఎం వైఎస్.జగన్ సమీక్షించారు. వివిధ రాష్ట్రాల్లో, విదేశాల్లో కోవిడ్-19 పరిస్థితుల కారణంగా చిక్కుకుపోయిన వారు తిరిగి వస్తున్న నేపథ్యంలో అనుసరించాల్సిన విధానంపై సమావేశంలో చర్చించారు. ప్రతి గ్రామ సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రతి గ్రామ సచివాలయంలో కనీసం 10 నుంచి 15 మందికి క్వారంటైన్ వసతి కల్పించి వారిక్కావాల్సిన భోజనం, సదుపాయాలు, బెడ్లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు.

నీసం ఒక లక్ష బెడ్లు సిద్ధంచేసుకోవాలని సీఎం ఆదేశించారు. అంగన్‌వాడీలు, మెప్మా, పంచాయతీరాజ్ ఈ మూడూ కలిసి గ్రామాల్లో కోవిడ్ -19 క్వారంటైన్ చర్యలు చేపట్టాలని సూచించారు. కనీసం 500 ఆర్టీసీ బస్సులను నిత్యావసరాలను తీసుకెళ్లే మొబైల్ వాహనాలుగా మార్చాలని సీఎం చెప్పారు. ఇందులోనే వీలైనంత వరకు ఫ్రీజర్లు ఏర్పాటుచేసి పాలు,పెరుగు, గుడ్లు, పండ్లు, లాంటి నిత్యావసరాలను ఏర్పాటు చేస్తున్నారు. కేసుల తీవ్రత ఉన్న క్లస్టర్లలో ప్రజల కదలికలను కట్టడి చేసి నిత్యావసరాలకోసం ఒక వ్యక్తికే పాసు ఇస్తున్నారు. సీఎం ఆదేశాల మేరకు డాక్టరు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త, మందులు కూడా మొబైల్ యూనిట్‌కు అందుబాటులో ఉంటారు. ఇకపోతే మే 30న రైతు భరోసా కేంద్రాలు ప్రారంభిస్తామని సీఎం జగన్ ప్రకటించారు. దుకాణాల వద్ద ప్రజలు పాటించాల్సిన మార్గదర్శకాలు అధికారులు చెప్పాలని సూచించారు. కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలపై జగన్ సమీక్ష నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సూచన మేరకు కంటైన్‌మెంట్ జోన్లు గుర్తించాలని, కంటైన్‌మెంట్ జోన్లలో అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు జగన్ సూచనలు చేశారు. మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో వ్యవసాయ సలహా బోర్డులు ఏర్పాటుకు.. విధివిధానాలు ఖరారు చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. జూన్ 6న మత్స్యకార భరోసా పథకం కోసం ఏర్పాట్లు చేయాలని జగన్ ఆదేశించారు. అలాగే ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మధ్య శనివారం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. లాక్‌డౌన్‌తో ఆంధ్రప్రదేశ్‌లో చిక్కుకుపోయిన ఒడిశా వలస కూలీలు, కార్మికుల తరలింపుపై వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించారు. అలాగే ఒడిశాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ పౌరులను తరలించే విషయమై కూడా చర్చలు జరిగాయి. తమ రాష్ట్రానికి చెందిన వలసకూలీలు, కార్మికులకు మంచి వసతి, భోజన సదుపాయాలు కల్పించి ఆదుకున్నందుకు ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సీఎం వైఎన్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉండాలనుకుంటున్న ఒడిశా

వారికి మంచి వసతి, భోజన సదుపాయాలు అందించారని ఒడిషా సిఎం నవీన్ పట్నాయక్ అన్నారు. అంతేకాక మా రాష్ట్రానికి వస్తున్న వారికి అవసరమైన రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. మీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమన్వయం చేస్తున్నాం. కోవిడ్ వల్ల తలెత్తిన క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోంది. ధన్యవాదాలని పేర్కొన్నారు.

సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'మీ అభ్యర్థనను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం నవీన్ జీ అని అన్నారు. దాదాపు 20 వేల మంది ఒడిశా ప్రజలు మా రాష్ట్రంలో ఉన్నారు. రిలీఫ్ క్యాంపులలో ఉంటున్నవారిలో దాదాపు 1900 మందికిపైగా ఒడిశా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మిగిలిన వారిని కూడా వారు పనిచేస్తున్న చోటే ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఒకవేళ వారిలో ఎవరైనా తిరిగి ఒడిశా వెళ్లేందుకు సిద్ధమైతే వారిని కూడా పంపేందుకు ఏర్పాట్లు చేస్తాం అని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రధాన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో మాట్లాడారు. విపత్తు సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఒడిశా కూలీలు, కార్మికులు, చిక్కుకుపోయిన ప్రజలను బాగా చూసుకుంటున్నారంటూ ధన్యవాదాలు తెలిపారు. కోవిడ్ నివారణలో బాగా పనిచేస్తున్నారంటూ సీఎంను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్లనాని, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం చొరవతో గుజరాత్‌లో చిక్కుకున్న మత్స్యకారులు సొంతూళ్లకు చేరుకుంటున్న సంగతి తెలిసిందే.

కరోనా కట్టడిలో 108 సిబ్బంది కీలకపాత్ర ....

- టి.ఆర్.కె ట్రస్ట్ ఆధ్వర్యంలో....

-అంబులెన్స్ సిబ్బందికి నిత్యావసర సరుకులు, శానిటైజర్లు, మాస్క్ ల పంపిణీ....

వేములవాడ, మే 2 (నేటినిజం ప్రతినిధి):ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారిని కట్టడి చేయడంలో 108 అంబులెన్స్ సిబ్బంది కీలక పాత్ర పోషించారని.... వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని టి ఆర్ కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ అన్నారు. శనివారం ట్రస్ట్ డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాయిని శేఖర్ లు 108 అంబులెన్స్ సిబ్బందికి నిత్యావసర సరుకులను, 25 కిలోల బియ్యం, శానిటైజర్లు, మాస్క్ లను పంపిణీ చేశారు. అనంతరం ట్రస్టు డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్ మాట్లాడుతూ విపత్కర సమయంలో కరోనా వైరస్ అరికట్టేందుకు 108 సిబ్బంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించారని వారికి మా ట్రస్టు తరపున సహాయం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. నిర్విరామంగా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏధులు నిర్వహించిన 108 అంబులెన్స్ సిబ్బందిని వారు శాలువాతో సత్కరించి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ టెక్నీషియన్స్ మల్లేశం, స్వాతి, పైలెట్స్ మనోహర్, బాలకృష్ణ, ట్రస్ట్ సభ్యులు కేవీ.మహేశ్ రెడ్డి, సంతోష్, సందీప్, దీపక్, ప్రతాప్, విజయ్,ప్రేమ్, రాకేష్, కృష్ణనరేష్, శ్రీధర్, పూర్ణ చందర్,నితిన్,మణికంఠలు ఉన్నారు.

కరోనా నివారణలో ప్రభుత్వానికి టి.ఆర్.కె విరాళం....!!!

-కరోనా వైరస్ నియంత్రణ చర్యలకు టి ఆర్ కె ట్రస్ట్ చేయూత...!!

- జిల్లా కలెక్టర్ కు 2 లక్షల విరాళం అందించిన తోట రామ్ కుమార్

వేములవాడ, మే 2 (నేటినిజం ప్రతినిధి):ప్రపంచ దేశాలను చిన్నాభిన్నం చేస్తూ... ప్రజలను పూర్తిగా ఇండ్ల కే పరిమితం చేస్తూ.... భయ బ్రాంతులకు గురి చేస్తున్న కరోనా వైరస్ ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి మేము సైతం నివారణ చర్యల్లో తమ వంతు సహాయం అందిస్తామని టి ఆర్ కె చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. రెక్కాడితే డొక్కాడని నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ కు 2 లక్షల రూపాయల విరాళాన్ని టి ఆర్ కె చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంజయ్య, ట్రస్ట్ డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి శేఖర్ లు ఉన్నారు

థాయ్ ప్రధానితో మోడీ ఫోన్ సంభాషణ

కరోనా నివారణ చర్యలపై ఆరా

న్యూఢిల్లీ,మే2(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారితో అనేక దేశాలు విలవిల్లాడుతున్నాయి. పేద, ధనిక దేశాలు అనే తేడాలేకుండా కొవిడ్-19తో తీవ్ర కష్టాల్లో చిక్కుకున్నాయి. ఈ క్రమంలోనే భారత ప్రధాని నరేంద్ర మోదీ అనేక దేశాలకు సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఆయా దేశాల అధినేతలతో ఫోన్‌లో మాట్లాడుతూ అక్కడి పరిస్థితులపై తెలుసుకుంటున్నారు. తాజాగా థాయ్‌లాండ్ ప్రధాని ప్రయుత్ చాన్ తో ఫోన్ లో మాట్లాడారు. ఇరుదేశాల్లో అమలవుతున్న కరోనా నివారణ చర్యలను పరస్పరం అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కష్టకాలంలో ప్రాంతీయ సహకారం ఎంతో ప్రాధాన్యతాంశం అని మోదీ అభిప్రాయపడ్డారు. దీనికి సంబంధించి మోదీ ట్వీట్ చేశారు. కరోనాకు సంబంధించిన అంశాలతో మిత్రుడు ప్రయుత్ చాన్ తో

చర్చించానని చెప్పిన ఆయన.. చారిత్రకంగా, సాంస్కృతికపరంగా సుదీర్ఘకాల సంబంధాలు కలిగిన ఇరుగుపొరుగు దేశాలుగా ప్రస్తుత సంక్షోభాన్ని ఉత్పన్నమవుతున్న అనేక సవాళ్లను కలసికట్టుగా ఎదుర్కొంటామని తెలిపారు.

దక్షిణ అండమాన్ సముద్రం ఉపరితలంపైన మరియు ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని అల్పపీడనం ఆవరించి ఉంది

హైదరాబాద్, మే 2:దక్షిణ అండమాన్ సముద్రం ఉపరితలం పైనా, ఆగ్నేయ బంగాళా ఖాతం ఆనుకుని ఈరోజు (01.05.2020 తేదీ) ఉదయం అల్పపీడనం ఏర్పడినట్లు భారతవాతావరణ శాఖ, తుఫాను హెచ్చరికల విభాగం తెలియజేసింది. ఇది చాలా నెమ్మదిగా, ఆలస్యంగా బలపడే అవకాశం ఉంది.

దీని ప్రకారం, వచ్చే 48 గంటల్లో ఇదే ప్రాంతంలో ఇది మరింతగా గుర్తింపబడే అవకాశముంది. ఆ తర్వాత 48 గంటల్లో ఇది మరింత బలపడి అండమాన్ సముద్రం మరియు ఆగ్నేయ బంగాళా ఖాతం ఆనుకుని వాయుగుండంగా మారి ఆ తర్వాత మరింతగా తీవ్రతరం అయ్యే అవకాశం ఉంది. మే 5వ తేదీ వరకు ఇది క్రమంగా ఉత్తర వాయువ్య దిశగా ప్రయాణించే అవకాశం ఉంది.

దీని ప్రభావంతో, వచ్చే ఐదు రోజుల్లో, దక్షిణ అండమాన్ సముద్రం పైనా మరియు ఆగ్నేయ బంగాళాఖాతం ఆనుకుని అలాగే అండమాన్, నికోబార్ దీవుల్లో దిగువ పేర్కొన్న విధంగా వాతావరణ ప్రతికూలతలు ఏర్పడవచ్చు.

హెచ్చరికలు:

వర్షపాతం (దీవుల పైన):

మే నెల ఒకటి, రెండు తేదీలలో అండమాన్, నికోబార్ దీవుల్లో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మాదిరి వర్షాలు కురుసే సూచనలున్నాయి. మే నెల మూడు, నాలుగు తేదీల్లో కూడా చాలా ప్రదేశాల్లో వర్షం పడే అవకాశం ఉంది. నికోబార్ దీవుల్లో అక్కడక్కడా మే నెల రెండు, మూడు తేదీల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. కాగా, మే నెల నాలుగు, ఐదు తేదీల్లో, అండమాన్, నికోబార్ దీవుల్లో అక్కడక్కడా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి.

ఈదురు గాలుల హెచ్చరిక:

మే నెల ఒకటవ తేదీన ఆగ్నేయ బంగాళాఖాతం లో గంటకు 40-50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. మే నెల రెండు, మూడు తేదీలలో ఆగ్నేయ బంగాళాఖాతం తో పాటు దక్షిణ అండమాన్ సముద్రంపై కూడా గంటకు 40-50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. మే నెల 4వ తేదీన దక్షిణ అండమాన్ సముద్రం మరియు ఆగ్నేయ బంగాళా ఖాతం తీరం వెంబడి గంటకు 45-55 నుండి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అదేవిధంగా, మే నెల 5వ తేదీన దక్షిణ అండమాన్ సముద్రం మరియు ఆగ్నేయ బంగాళా ఖాతం తీరం వెంబడి గంటకు 50-60 నుండి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

సముద్రం పరిస్థితి :

2020 మే నెల ఒకటవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు దక్షిణ అండమాన్ సముద్రం మరియు ఆగ్నేయ బంగాళా ఖాతం అల్లకల్లోలంగా ఉంటుంది.

మత్స్యకారులకు హెచ్చరిక:

మత్స్యకారులు 2020 మే నెల ఒకటవ తేదీన ఆగ్నేయ బంగాళాఖాతంలోకి చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా 2020 మే నెల రెండు, మూడు తేదీల్లో దక్షిణ అండమాన్ సముద్రం మరియు ఆగ్నేయ బంగాళాఖాతంలోనూ, 2020 మే నెల నాలుగు, ఐదు తేదీల్లో అండమాన్ సముద్రం మరియు ఆగ్నేయ బంగాళాఖాతంలోనూ చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులను హెచ్చరిస్తున్నారు.

లాక్‌డౌన్ నేపథ్యంలో వలస,దినసరి కార్మికులు, కడు బీదకుటుంబాలకు

బాసటగా నిలిచేందుకు ముందుకువచ్చిన శాంతి, సంక్షేమ కమిటి సభ్యులు

ఇప్పటి వరకు 3.15లక్షల విలువచేసే 630కిట్లు సిద్ధం

కరీంనగర్, మే 2 (నేటినిజం ప్రతినిధి):లాక్‌డౌన్ అమలుతో ఉపాధికరువై ఇబ్బందులు పడుతున్న వలస,దినసరి కార్మికులు, కడుబీదకుటుంబాలకు చెందిన ప్రజలకు నిత్యావసరవస్తువులు,కూరగాయలు అందజేసేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శాంతి,సంక్షేమ కమిటి సభ్యులు తమవంతు చేయూతనందించేందుకు ముందుకువచ్చారు. శుక్రవారం నాడు కమీషనరేట్ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు 3.15లక్షల విలువచేసే 630కిట్లను అందజేస్తామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి సమక్షంలో ప్రకటించారు.

పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శాంతి,సంక్షేమ కమిటి సభ్యులు 3.15లక్షల రూపాయల విలువచేసే 630కిట్లను సిద్ధంచేశారు. మానవతాహృదయంతో ఏవరైనా ముందుకువచ్చి తమవంతు సహకారాన్ని అందించేందుకు శనివారం సాయంత్రం వరకు సమయం ఇచ్చారు. ఒక్కోకిట్‌లో 05కిలోల బియ్యం, ఒకకిలో పప్పు, ఒకకిలో వంటనూనె, ఒకకిలో ఉల్లిగడ్డలు, రెండుకిలోల ఆలుగడ్డలు, ఒకకిలో చక్కెర, పావుకిలో ఛాయపత్తిలు ఉంటాయి. వీటితో పాటు గోపాలపురం గ్రామానికి చెందిన రైతు మంద రాజమౌళి తమవంతుగా 10క్వింటాళ్ళ కూరగాయలను ఉచితంగా అందజేసేందుకు ముందుకువచ్చారు. పండించిన పంటను అమ్మడంతోపాటు వలస,దినసరికార్మికులు, కడుబీదకుటుంబాలకు ఉచితంగా కూరగాయలను అందించేందుకు ముందుకువచ్చిన రైతు రాజమౌళిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి కొంతమొత్తాన్ని వ్యక్తిగతంగా అందజేశారు.

ఈసందర్భంగా పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ కుల,మతవర్గవిభేదాలకు అతీతంగా అన్నివర్గాలకు చెందిన కార్మికులు, కడుబీదకుంటుంబాలకు ఈ కిట్‌లను అందజేస్తామన్నారు. లాక్‌డౌన్ నేపథ్యంలో ఆర్థికపరిస్థితులు మందగించిన దృష్ట్యా దీర్ఘకాలంగా పైన పేర్కొన్న కుటుంబాలకు తమవంతు సహాయంగా కార్యక్రమాలను కొనసాగించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మున్సిపల్ అధికారుల సహకారంతో పైనపేర్కొన్న కుటుంబాలను గుర్తించనున్నారు. సోమవారంనాడు గ్రామీణప్రాంతాల్లో ఈ కిట్ల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. శాంతి,సంక్షేమకమిటి సభ్యులు కార్మికులు,కడుబీదకుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకువచ్చి తమ ఐక్యతను చాటడం ఆహ్వానించదగిన పరిణామమని పేర్కొన్నారు. మానవతాహృదయంతో ముందుకువచ్చి సహాయంఅందించేవారు ఒకకిట్‌కు 500రూపాయల చొప్పున గూగుల్‌పే, ఫోన్‌పే, పేటియంల ద్వారా 9966551111 నెంబర్‌కు పంపించవచ్చని తెలిపారు. శనివారం సాయంత్రంలోపు మాత్రమే ఈ అవకాశం ఉందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ట్రైనీ ఐపిఎస్ అధికారిణి నిటికపంత్, ఏసిపి పి అశోక్, ఇన్స్‌పెక్టర్లు విజయ్‌కుమార్, దేవారెడ్డి, విజ్ఞాన్‌రావు, తుల శ్రీనివాస్‌లతోపాటుగా శాంతి,సంక్షేమకమిటి సభ్యులు రమేష్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి, మహమూద్, ఘన్‌శ్యామ్‌ఓజా, ఏంఏ రఫీక్, గఫార్, నిరంజనాచారి, మాజీ డిప్యూటి మేయర్ అబ్బాస్‌లతోపాటు పోలీసు అధికారులు, శాంతి,సంక్షేమకమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సంబంధించిన వివరాలను జత చేయడమైనది

(అనుబంధం-బి)

విపత్తు నిర్వహణ చట్టం, 2005 ప్రకారం ఏర్పాటైన జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్పర్సన్ గా ఉన్న కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆ చట్టం ప్రకారం ముందు జాగ్రత్త చర్యలు సక్రమంగా తీసుకుంటున్నారా లేదా పర్యవేక్షించడానికి ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

అనంతగరి అడవుల్లో జంట ఆత్మహత్య

ఉరేసుకుని నెలరోజులు దాటివుంటుందని అంచనా

రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

వికారాబాద్,మే2(ఆర్ఎన్ఎ): వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి అడవిలో ఓ జంట ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇద్దరూ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాలు ఉన్నాయి. రెండు మృతదేహాల్లో తలలు తప్ప మరేమీలేవు. కుళ్లిపోయి ఎముకులు మాత్రమే కనిపిస్తున్నాయ్. ఆత్మహత్య చేసుకుని నెలరోజులకు పైనే అయి ఉండొచ్చని తెలుస్తోంది. అయితే అక్కడే టూ వీలర్ బండి ఉంది. ఆ వాహనంపై మోక్ష అని రాసి ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ఆ జంట వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం కోట్ పల్లి గ్రామానికి చెందిన శివలీల, మహేందర్‌లుగా పోలీసులు గుర్తించారు. అయితే వారెందుకు ఆత్మహత్య చేసుకున్నారు..? వారంతట వారే ఆత్మహత్య చేసుకున్నారా..? లేకుంటే ఎవరైనా ఈ ఘాతుకానికి పాల్పడ్డారా..? అనేది తెలియాల్సి ఉంది. అసలేం జరిగింది..? ఈ ఘటన ఎలా చోటు చేసుకుంది అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

కరోనా నివారణ చర్యలపై సీఎం జగన్ సమీక్ష

అమరావతి, మే 2: కరోనా నియంత్రణ చర్యలపై మంత్రులు, అధికారులతో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కరోనా పరిస్థితుల కారణంగా వివిధ రాష్ట్రాల్లో, దేశాల్లో చిక్కుకుని సొంతూళ్లకు తిరిగి వస్తున్న నేపథ్యంలో అనుసరించాల్సిన విధానంపై సమావేశంలో సుధీర్ఘంగా చర్చించారు.

ప్రతి గ్రామ సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'ప్రతి గ్రామ సచివాలయంలో 10 నుంచి 15 మందికి క్వారంటైన్ వసతి కల్పించాలి. కనీసం లక్ష బెడ్లు సిద్ధం చేసుకోవాలి. 500 ఆర్టీసీ బస్సులను నిత్యావసరాలు తీసుకెళ్లే మొబైల్ వాహనాలుగా మార్చాలి. కేసుల తీవ్రత ఉన్న క్లస్టర్లలో ప్రజల కదలికలను కట్టడి చేసి నిత్యావసరాల కోసం ఒక వ్యక్తికే పాస్ ఇవ్వాలని' సీఎం జగన్ సూచించారు.

ప్ర